ప్రజాశక్తి

బుధవారం 7 డిసెంబర్ 2022

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

విశాఖ స్థూల ఉత్పత్తి రూ.82 వేల కోట్లు

- ప్రగతిలో ప్రభుత్వ రంగ సంస్థలే అగ్రగామి
- ఉన్నవి నిలుపుకుంటే ఉపాధి, అభివృద్ధి : జిల్లా పరిశ్రమల మేనేజర్ ఎ.రామలింగేశ్వరరాజు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

విశాఖ నగర పరిధిలో 20 లక్షలకుపైగా జనాభాలో సుమారు 8 లక్షల మంది కష్టజీవులు, కార్మికులు, ఉద్యోగులు ఉన్న ఫలితంగా ఏటా రూ.82 వేల కోట్ల స్థూల దేశీయ జిల్లా ఉత్పత్తి (గ్రాస్ డొమెస్టిక్ డిస్ట్రిక్ట్ ప్రొడక్ట్-జిడిడిపి) వస్తోంది. విశాఖ నగరం అన్ని విధాలా అభివృద్ధికి, ఉపాధికి కేంద్రంగా ప్రభుత్వ రంగ సంస్థలు నిలవడమే కారణమని జిల్లా పరిశ్రమల కార్యాలయ అధికారులు తాజాగా ఓ నివేదికలో వెల్లడించారు. చిన్నా, పెద్ద ప్రభుత్వ రంగ సంస్థలు 15, వాటిల్లోనే ఒక ప్రభుత్వ పోర్టు, మరో ప్రయివేటు పోర్టు.. ఇవి కాకుండా కోరమండల్ ఫెర్టిలైజర్స్, దివీస్, ఉమ్మడి జిల్లాలోని ఎంఎస్ఎంఇలు 13 వేలులో విశాఖ జిల్లాలోనే ఏడు వేలు ఉండడంతో జిల్లా స్థూల ఉత్పత్తి విలువ రూ.82 వేల కోట్లు ఉన్నట్లు పరిశ్రమల సంస్థ నివేదిక ద్వారా వెల్లడైంది. అభివృద్ధిలో ప్రభుత్వ రంగ సంస్థ వైజాగ్ స్టీల్‌ప్లాంట్ అత్యంత కీలకపాత్ర పోషిస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది.

2021-2022లో రికార్డు స్థాయిలో సేల్స్ టర్నోవర్ చేయడం ద్వారా ఆర్ఐఎన్ఎల్ (స్టీల్‌ప్లాంట్) రూ.28,008 కోట్లు సాధించింది. ఇది 2020-21లోని 17956 కోట్లు టర్నోవర్ కంటే 56 శాతం అధికం. ప్రభుత్వ రంగ సంస్థలు ఏవైతే ఉన్నాయో వాటిని నిలుపుకుంటేనే విశాఖకుగల బ్రాండ్ ఇమేజ్‌ను నిలుపుకోవడం సాధ్య పడుతుందని, ప్రభుత్వ రంగ సంస్థలు లేని విశాఖను చూడడం కష్టమైన విషయమని జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఎ.రామలింగేశ్వరరాజు 'ప్రజాశక్తి'కి వివరించారు. కొత్త పరిశ్రమలు రాకపోయినా సరే ఉన్నవాటిని నిలుపు కోగలిగితే రూ.లక్ష కోట్లకుపైగా జిల్లా డొమెస్టిక్ ప్రొడక్ట్‌ను తీసుకెళ్లే మార్గాలు అనేకం ఉన్నాయన్నది తాజా నివేదికల ద్వారా వెల్లడవుతోంది.

విశాఖ జిల్లా పరిశ్రమల కేంద్రం

పరిశ్రమల్లో మానవ వనరులు ఎలా ఉన్నాయి ?

విశాఖ జిల్లా ఎంఎస్ఎంఇ (మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్)లోని ఏడు వేల యూనిట్లలో సుమారు 13 వేల మంది ఉన్నారు. వీటిలో 10 చిన్నా, పెద్దా ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లు ఉన్నాయి. ఈ పదిలోనే రెండు ఐటి మిగతా 2లో..

పూర్ణా మార్కెట్ రోడ్డులో సాగుతున్న మత సామరస్య ప్రదర్శన

మత సామరస్యంపై ఆవాజ్ ర్యాలీ

ప్రజాశక్తి - కలెక్టరేట్ : దేశంలో మత విద్వేషాలను రెచ్చగొడుతూ రాజకీయంగా లబ్ధి పొందేందుకు బిజెపి నిత్యం ప్రయత్నిస్తోందని ఆవాజ్ విశాఖ జిల్లా అధ్యక్షుడు ఆయుబ్ అన్నారు. బాబ్రీ మసీదు కూల్చివేత సంఘటన జరిగి 30 సంవత్సరాలైన సందర్భంగా ఆవాజ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం పూర్ణా మార్కెట్ బౌరాడా రోడ్డులో మత సామరస్య ప్రదర్శన నిర్వహించారు. అర్చకుడు, ముస్లిం, ఫాదర్ వేషధారకులు ప్రదర్శన అగ్రభాగాన ఉండి హిందూ, ముస్లిం, క్రైస్తవ మతాల ఐక్యతను చాటుతూ 'అందరం భాయీ..భాయి' అంటూ నినదించారు. ఈ సందర్భంగా ఆయుబ్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాటంలో ముస్లిములు కీలకపాత్ర పోషించిన విషయాన్ని గుర్తు చేశారు. దేశ నిర్మాణంలో ముస్లిముల పాత్ర మరువలేనిదన్నారు. అలాంటి వారిపట్ల మెజారిటీ మతస్తులను రెచ్చగొట్టి తప్పుడు ప్రచారం సాగించడం దారుణమన్నారు. అభివృద్ధి, ఉద్యోగాల పేరుతో అధికారం చేపట్టిన బిజెపి మత విద్వేషాలతో యువతను తప్పుదోవపట్టిస్తోందన్నారు. సిపిఎం జోన్ నాయకులు వై.రాజు, స్థానిక ముస్లిం నాయకులు రెహమాన్, ఆవాజ్ నాయకులు అబ్దుల్ సమద్, షేక్ రబాని, అబ్దుల్ గఫర్, సిఐటియు జగదాంబ జోన్ కార్యదర్శి కెవిపి చంద్రమౌళి, ఎం.సుబ్బారావు, కె.శేఖర్, కె.నర్సింగరావు, ఎం.సంజయ్, గణేష్ పాల్గొన్నారు.

చంపేసి.. డ్రమ్ములో కుక్కాడు

వార్త మెయిన్‌లో..

కార్పొరేట్లకు 'ఉక్కు'ను అప్పగిస్తే ఊరుకోం

వార్త 2లో..

వాడవాడలా.. అంబేద్కర్ వర్ధంతి

వార్తలు లోపల పేజీల్లో..

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం, వేదికపై మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి, ఎమ్మెల్సీ మాధవ్ తదితరులు

సమస్యలను పరిష్కరించాల్సిందే..

- ఎన్ఎడిబి నిర్వాసితుల మహా పాదయాత్ర

వార్త మెయిన్‌లో..

రూ.35 వేలు కట్టాల్సిందే..!

- లేదంటే ఇల్లు రద్దు
- సచివాలయ సిబ్బంది బలవంతపు వసూలు
- మూడో ఆప్షన్ కింద ఇస్తున్న రశీదు
- అప్పుల కోసం తిరుగుతున్న పేదలు
- రుణమిప్పించే బాధ్యత గాలికి..

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి

ఇళ్లు కట్టించి ఇస్తామంటే మురిసిపోయిన పేదలకు తక్షణం రూ.35 వేలు చెల్లించకపోతే మంజూరైన ఇల్లు రద్దవుతుందని సచివాలయ సిబ్బంది చెప్పడంతో వారంతా ఇపుడు లబోదిబోమంటున్నారు. ఒక్కసారిగా రూ.35 వేలు కట్టలేమంటే, కట్టి తీరాల్సిందేనని ఒత్తిడి చేయడంతో అప్పు కోసం అవస్థలు పడుతున్నారు. జివిఎంసి పరిధిలోని పేదలకు ప్రభుత్వం పలుచోట్ల లే అవుట్లు వేసి ఇళ్ల పట్టాలు మంజూరు చేసింది. 'నవరత్నాలు - పేదలందరికీ ఇళ్లు' కింద పిఎంఎవై అర్బన్ హౌసింగ్‌లో భాగంగా లక్షా 20 వేలు ఇళ్లు మంజూరయ్యాయి. ఇల్లు కట్టుకోలేని పేదలకు లక్షా ఎనభై వేల రూపాయల పూర్తి సబ్సిడీతో ఇళ్లు నిర్మించి అప్పగిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఇళ్ల నిర్మాణం రెండు పద్ధతుల్లో పూర్తి చేయనున్నట్లు తెలిపింది. సొంతగా ఇల్లు నిర్మించుకోవడం, నిర్మించుకోలేని పేదలకు ప్రభుత్వమే నిర్మించి అప్పగించడం చేస్తామని హామీ ఇచ్చింది. లక్ష ఇళ్ల నిర్మాణ బాధ్యతను కాంట్రాక్టర్‌కు ప్రభుత్వం అప్పగించింది. లక్షా 80 వేల రూపాయలకు ఇంటి నిర్మాణం పూర్తికాదని, మరో రూ.35 వేలు లబ్ధిదారుని వాటా కింద చెల్లించేందుకు పావలా వడ్డీకి స్వయం సహాయక సంఘాల మిగతా 2లో..



నాగమణి బాయి కట్టిన డబ్బులకు సచివాలయ సిబ్బంది ఇచ్చిన రశీదు

డబ్బులు వసూలు చేయడం లేదు : యుసిడి పీడీ పాపునాయుడు

డబ్బుల వసూలు విషయాన్ని జివిఎంసి యుసిడి ప్రాజెక్ట్ డైరెక్టర్ పాపునాయుడు వద్ద ప్రస్తావించగా.. లబ్ధిదారుల నుంచి డబ్బులు వసూలు చేయడంలేదని తెలిపారు. స్వయం సంఘాల సభ్యులకు రుణాలు ఇప్పిస్తామన్నారు. బ్యాంకుల నుంచి రుణాలు ఇప్పించేందుకు మాట్లాడుతున్నామని చెప్పారు.

మొదటి పేజీ తరువాయి..

విశాఖ స్థూల ఉత్పత్తి రూ.82 వేల కోట్లు

పార్కులు, దువ్వాడ సెజ్ కూడా ఉన్నాయి. ప్రభుత్వ రంగ సంస్థల్లో డైరెక్టర్ (రెగ్యులర్), ఇండైరెక్ట్ (కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్) కలిపి 3 లక్షల పైచిలుకే కార్మిక, ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఇతర సేవా రంగాలన్నీ కలుపుకుని మరో 4 లక్షల మంది కార్మికులు ఉన్నారు. వీరు ఏటా చేసే ఉత్పత్తి విలువ రూ.82 వేల కోట్లుగా ప్రభుత్వానికి జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ కార్యాలయ అధికారులు ఇటీవలే నివేదిక పంపారు. స్టీల్‌ప్లాంట్‌లో 14 వేలు, పోర్టులో సుమారు 4 వేలు, గంగవరంలో 5 వేలు, హెచ్‌పిసిఎల్‌లో 5 వేల మంది రెగ్యులర్ ఉద్యోగులు ఉండగా ఇండైరెక్ట్ ఎంప్లాయ్‌మెంట్ కింద పై లెక్కలకు నాలుగు నుంచి ఐదు రెట్ల మంది ఉంటారన్నది తెలుస్తోంది. హెచ్‌పిసిఎల్‌లో కొత్తగా రిఫైనరీ రూ.26 వేల కోట్లతో వచ్చినప్పటికీ పెద్దగా ఉద్యోగావకాశాలేమీ ఉండవన్నది తెలుస్తోంది. కేవలం 600 నుంచి 1000 మందికి మించి కార్మికులు వచ్చే అవకాశం లేదని అధికారులు చెబుతున్నారు. హెచ్‌పిసిఎల్ రిఫైనరీ కెపాసిటీని 8.33 లక్షల మిలియన్ మెట్రిక్ టన్నుల నుంచి 15 లక్షల ఎంఎంటిసికి తీసుకెళ్లే లక్ష్యంతో విస్తరించిన విషయం తెలిసిందే.

కొత్తగా పరిశ్రమలకు అవకాశం ఇలా..

చంద్రబాబు ప్రభుత్వ హయాంలో అదానీ డేటా సెంటర్ రూ.75 వేల కోట్లతో రావాల్సి ఉండగా అప్పట్లో తీవ్ర జాప్యం కారణంగా దీన్ని వైసిపి ప్రభుత్వం 2019లో రద్దుచేసింది. ఆ తర్వాత విశాఖ టెక్ పార్క్ పేర అదానీ సెంటర్‌ను రూ.15 వేల కోట్ల పెట్టుబడితో విశాఖలోని కాపులుప్పాడలో పెట్టే ఏర్పాట్లు జరుగుతున్నా ఇంతవరకూ ఆచరణ రూపం దాల్చలేదు. ఉమ్మడి విశాఖ జిల్లాలో ఉన్న బార్క్ కేంద్రం అనకాపల్లి జిల్లా ఖాతాలోకి చేరిపోయింది. 2023 ఫిబ్రవరి 16, 17 తేదీల్లో వైజాగ్ టెక్ సమ్మిట్ పేర గతంలో టిడిపి హయాంలో సిఐఐ మాదిరి సదస్సులు నిర్వహించేందుకు వైసిపి సర్కారు ప్రణాళిక సిద్ధం చేస్తోంది. పెట్టుబడులు పేరు పెట్టినంత మాత్రాన పరిశ్రమలు రావన్నది టిడిపి కాలంలో రుజువైంది. ఈ సారి ఎలా ఉంటుందో చూడాల్సిందే.

రూ.35 వేలు కట్టాల్సిందే..!

సభ్యులకు రుణం ఇప్పిస్తామని ప్రభుత్వం బాధ్యత పడింది. ఈ క్రమంలో సంఘాల్లో లేని సభ్యులకు బ్యాంకుల నుంచి రుణం ఇప్పించాల్సి వుంది. కానీ దీనికి విరుద్ధంగా ప్రభుత్వ మౌఖిక ఆదేశాలతో ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేసి, కాంట్రాక్టర్లకు డబ్బులు ఇచ్చేందుకు లబ్ధిదారులపై సచివాలయ సిబ్బంది ఒత్తిడి తెస్తున్నారు. రూ.35 వేలు ఒకేసారి చెల్లించకుంటే ఇల్లు రద్దు అవుతుందని బెదిరించడంతో పేదలంతా అప్పుల కోసం తిరుగుతున్నారు. రూ.35 వేలు కడితే మూడు నెలల్లో ఇల్లు పూర్తి చేసి అప్పగిస్తారని సచివాలయ సిబ్బంది చెబుతున్నారు. సబ్బవరం మండలంలోని పైడివాడ, ఎరుకునాయుడు పాలెం, పైడివాడ అగ్రహారం లే అవుట్‌లో ఇళ్ల నిర్మాణ బాధ్యతను రాక్ క్రెట్ అనే నిర్మాణ సంస్థకు అప్పజెప్పారు. ఇక్కడ ఇళ్లు మంజూరైన అర్బన్ లబ్ధిదారుల నుంచి రూ.35 వేలు చొప్పున వసూలు చేస్తున్నట్లు వెలుగులోకి వచ్చింది. కాంట్రాక్ట్‌కు ఇల్లు నిర్మాణం ఇచ్చేందుకు సమ్మతించిన లబ్ధిదారుల నుంచి డబ్బులు డిమాండ్ చేయడంతో పేదలు తీవ్ర మనస్తాపానికి గురవుతున్నారు. అప్షన్ 3 కింద గృహ నిర్మాణ లబ్ధిదారుల నుంచి రూ.35 వేలు వసూలు చేస్తున్నట్లు సచివాలయ సిబ్బంది రశీదులు ఇస్తున్నప్పటికీ డబ్బులు కట్టలేక పేదలు ఇబ్బంది పడుతున్నారు.

ఘనంగా హోంగార్డుల దినోత్సవం

ప్రజాశక్తి - కలెక్టరేట్, ఎంవిపి.కాలనీ : హోమ్ గార్డుల దినోత్సవాన్ని మంగళవారం పోలీస్ బ్యారెక్స్‌లో ఘనంగా నిర్వహించారు. అడ్మిన్ ఎడిసిపి ఎంఆర్‌కె.రాజు ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో హోమ్‌గార్డులంతా పాల్గొని పరేడ్ నిర్వహించారు. ఈ సందర్భంగా హోమ్‌గార్డులు చేపట్టిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా డిసిపిలు నాగన్న, ఆనందరెడ్డి మాట్లాడుతూ హోమ్‌గార్డుల సంక్షేమాన్ని విస్మరించబోమని హామీ ఇచ్చారు. ప్రభుత్వ నియమ, నిబంధనల మేరకే వారంతా విధులు నిర్వహిస్తున్నారని, పోలీస్ శాఖలో హోమ్‌గార్డుల విభాగం అనుబంధమని, వారు లేకపోతే దాదాపు వ్యవస్థలేనట్టని గుర్తుచేశారు. ఈ సందర్భంగా శారీరక దారుఢ్య పోటీల్లో ఇటీవల పతకాలు సాధించిన కె.కొండలరావును అభినందించారు. ఈ నెలాఖరులో రిటైర్ కాబోతున్న హోమ్‌గార్డును సత్కరించారు. చిరు ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎడిసిపి ఆరీఫుల్లా, ఎఆర్ ఎడిసిపి సుబ్రహ్మణ్యం, హోమ్‌గార్డుల విభాగం అధికారి భగవాన్ పాల్గొన్నారు.

అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల తొలగింపుపై నిరసన

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : సిపిఎస్ విషయంలో ఉద్యోగులను మోసగించిన సిఎం జగన్మోహన్ రెడ్డి తాజాగా అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను తొలగించడానికి చీకటి జీవో ఇచ్చి ఉద్యోగుల ద్రోహిగా మారారని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ మండిపడ్డారు. మద్దిలపాలెంలోని తెలుగు తల్లి విగ్రహం వద్ద మంగళవారం ఆయన నిరసన తెలిపారు. నిరుద్యోగులు, ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం చేసిన మోసంపై ఫ్లకార్డులను ప్రదర్శించారు. ఈ క్రమంలో ఆయన్ని పోలీసులు అరెస్టు చేశారు. కార్యక్రమంలో జనసేన నాయకులు భోగిల శ్రీనివాస్ పట్నాయక్, వియ్యపు లక్ష్మీనారాయణ మూర్తి, బమ్మిడి సాయికుమార్, చిప్పాడ గోవిందరాజు పాల్గొన్నారు.

పుస్తక పఠనంతో మేలు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : మనిషి మానసిక పరిస్థితి మెరుగు, ప్రశాంతత, జ్ఞాన సమపార్జనకు పుస్తక పఠనం ఎంతో శ్రేయస్కరమని ఆంధ్ర విశ్వవిద్యాలయం సైకాలజీ డిపార్టుమెంట్ హెడ్ ఆచార్య ఎంవిఆర్.రాజు ఆకాంక్షించారు. విశాలాంధ్ర విశాఖ పుస్తక మహోత్సవాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషి సమాజంలో సత్ప్రవర్తనతో మెలగడానికి, మంచిగా జీవితం గడపడానికి, సమాజాన్ని అర్థం చేసుకోవడానికి పుస్తక పఠనం దోహదం చేస్తుందని అన్నారు.

'పొరుగు సేవ' నోటిఫికేషన్ రద్దుకు ధర్నా

ధర్నాలో మాట్లాడుతున్న సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి కుమార్

ప్రజాశక్తి - కలెక్టరేట్ : జివిఎంసి ప్రజారోగ్య విభాగంలో పొరుగు సేవ పద్ధతిలో పని చేస్తున్న సిబ్బందిలో ఏర్పడిన ఖాళీలను భర్తీ చేసేందుకు ఆప్కాస్ ద్వారా 482 పోస్టులకు ఇచ్చిన నోటిఫికేషన్‌ను తక్షణమే రద్దుచేయాలని, ఇప్పటికే 60 సంవత్సరాలు దాటిన, అనారోగ్యంతో చనిపోయినవారి స్థానంలో దరఖాస్తు చేసుకున్న వారి కుటుంబ సభ్యులకు ఆప్కాస్ ద్వారా ఉద్యోగాలు కల్పించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్ డిమాండ్ చేశారు. కలెక్టర్ ఇచ్చిన నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని, ఇదివరకూ పారిశుధ్య కార్మికులుగా పనిచేసిన కార్మికుల కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మంగళవారం జివిఎంసి ప్రధాన కార్యాలయం వద్ద జివిఎంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కుమార్, జివిఎంసి కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి.నూకరాజు, ఉరుకూటి రాజులతో కలిసి మాట్లాడారు. జివిఎంసిలో 20 సంవత్సరాలు పైబడి ప్రజారోగ్య విభాగంలో పనిచేస్తున్న కార్మికులలో 60 సంవత్సరాలు పైబడిన వారు, అనారోగ్య కారణాలతో రానివారు, చనిపోయిన వారి కుటుంబ సభ్యుల నుంచి ఇప్పటికే జివిఎంసికి దరఖాస్తు చేసి ఉన్నారని తెలిపారు. 2007 నుంచి ప్రజారోగ్య విభాగంలో తమ వారసులకు ఉద్యోగాలు కల్పిస్తున్నారన్నారు. దాని ప్రాతిపదికలోనే 2020 ఏప్రిల్‌లో 140 మందికి, ఆగస్టులో 160 మందికి ఉద్యోగాలు ఇచ్చారన్నారు. రెండేళ్లలో 482 పోస్టుల ఖాళీలు ఏర్పడ్డాయన్నారు. వీటికి కూడా వారసులు దరఖాస్తు చేశారన్నారు. వారికే ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తాము గతంలో వినతిపత్రాలు ఇచ్చిన అన్ని సందర్భాలలో వారసులకే ఉద్యోగాలు కల్పిస్తామని హామీలు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. కార్యక్రమంలో యూనియన్ వర్కింగ్ సెక్రటరీ ఎంవి.ప్రసాదరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ వి.కృష్ణారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ బి.రత్నం, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జి.అప్పారావు, జెఆర్.నాయుడు, ఎం.ఈశ్వరరావు, రమణ, అప్పలరాజు, శ్రీను, ఆర్.శ్రీనివాస్, గణేష్, రాము, వరలక్ష్మి, కొండమ్మ పాల్గొన్నారు.

సైబర్ వలకు చిక్కొద్దు

క్రెడాయ్ ప్రతినిధులతో సిపి శ్రీకాంత్

ప్రజాశక్తి - కలెక్టరేట్ : సైబర్ క్రైం మోసాల బారిన బిల్డర్స్ పడొద్దని నగర పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ సూచించారు. కెఎన్‌ఆర్ ఫంక్షన్ హాల్‌లో క్రెడాయ్, ఎపి సొమ్రాఫ్ కామర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అన్ని జాగ్రత్తలతోనే ఉపశమనం ఉంటుందన్నారు. మనకు తెలియకుండానే మన కష్టార్జితాన్ని ఇతరులు దోచుకుపోయే ప్రమాదం ఉంటుందన్నారు. రోజురోజుకూ ఈ తరహా మోసాలు అధికమైపోతున్నాయన్నారు. భవన నిర్మాణ యజమానులు కూడా ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. క్రెడాయ్ విశాఖ చాప్టర్ అధ్యక్షుడు కెఎస్‌ఆర్‌కె.రాజు (సాయి) మాట్లాడుతూ డిజిటల్ లావాదేవీల విషయంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలన్నారు. క్రెడాయ్ విశాఖ చైర్మన్ బాయన శ్రీనివాసరావు మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల అవగాహన పెంచుకోవాల్సిన అవసరముందన్నారు. కార్యక్రమంలో ఇ.అశోక్ కుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కార్పొరేట్లకు 'ఉక్కు'ను అప్పగిస్తే ఊరుకోం

నినాదాలు చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ఎన్నో త్యాగాలు, మరెన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రభుత్వ రంగంలోనే యధావిధిగా కొనసాగించాలని సిఐటియు కంచరపాలెం జోన్ నాయకులు ఎస్.రామ్‌గోపాల్ కోరారు. స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలు మంగళవారానికి 614వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారులకు, పారిశ్రామిక వేత్తలకు, కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తోందని విమర్శించారు. అందులో భాగంగానే ప్రభుత్వ రంగంలోని స్టీల్‌ప్లాంట్‌ను కార్పొరేట్ శక్తులకు అప్పగించే ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఈ చర్యను తాము అడ్డుకుంటామన్నారు.

విశాఖ నగర అభివృద్ధిలో స్టీల్‌ప్లాంట్ ఎంతో ముఖ్య భూమిక పోషిస్తోందని చెప్పారు. ఇటువంటి సంస్థను కాపాడుకుంటామన్నారు. దీక్షల్లో పాల్గొన్న వారిలో జోన్ నాయకులు ఎం.ఈశ్వరరావుతో టపాటు బి.గంగరాజు, ఆర్.రామారావు, ఎ.ఈశ్వరరావు, ప్రొఫెసర్ ఎస్.సూరప్పడు ఉన్నారు.

ఇసుక కొరత లేకుండా చూడండి

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : నాడు - నేడు, జగనన్న ఇళ్ల నిర్మాణ పనులకు ఇసుక కొరత లేకుండా చూడాలని విశాఖ జిల్లా జాయింట్ కలెక్టర్ కెఎస్.విశ్వనాథన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో హౌసింగ్, విద్య, గనుల శాఖల అధికారులతో ఆయా నిర్మాణాలకు అవసరమైన ఇసుక, సిమెంట్ తదితర సామగ్రి సరఫరాపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న జగనన్న ఇళ్లు, నాడు - నేడు పనులకు ఇసుక, సిమెంటు సరఫరాలో ఎటువంటి ఇబ్బందులూ ఉండరాదన్నారు. గృహ నిర్మాణాలపై సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని అధికారులకు తెలిపారు. పైడివాడ అగ్రహారంలో నిర్మిస్తున్న జగనన్న కాలనీకి ముందుగా ఇసుక సరఫరా చేయాలన్నారు. బేస్‌మెంట్ స్థాయిలోనే ఎగుడు దిగుడు లేకుండా క్రమ పద్ధతిలో సమాంతరంగా నిర్మాణం చేపట్టాలని కాంట్రాక్ట్ ఏజెన్సీ నిర్వాహకులకు సూచించారు. అనంతరం సిమెంట్, ఫ్లైయాష్, క్రషర్ సరఫరాకు సంబంధించి అధికారులతో చర్చించారు. జిల్లాలో మైన్స్‌కి సంబంధించి సమస్య ఉన్నట్లయితే పక్క జిల్లాల నుంచి ఏర్పాట్లు చేయాలని గనుల శాఖ అధికారికి ఆదేశించారు. జగనన్న లే అవుట్లలో అప్రోచ్ రోడ్లు, విద్యుత్, నీటి సరఫరాకు సంబంధించి పలు సూచనలు చేశారు. సమావేశంలో గనుల శాఖ ఉప సంచాలకులు డివిఎస్ఎన్.రాజు, జిల్లా విద్యా శాఖాధికారిణి చంద్రకళ, హౌసింగ్ డిఇలు, సంబంధిత శాఖల అధికారులు, ఇళ్ల నిర్మాణ సంస్థల ఏజెంట్లు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **NALLAPATI SIRISHA,** W/o. Vadlamudi Gopi, D.No.31-21-10, Flat No. 102, Sriven Paradise, Kurmannapalem, Gajuwaka Mandalam, Visakhapatnam-530046, A.P. I Have Changed My Name from **VADLAMUDI SIRISHA** (OLD NAME) to **NALLAPATI SIRISHA** (New Name). Hence after all my Documents and Correspondence will be continued with my New Name **NALLAPATI SIRISHA.**

పాఠశాలను సందర్శించిన డిఇఒ

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక పిఎస్‌ఎం, జివిఎంసి ఉన్నత పాఠశాలను జిల్లా విద్యా శాఖాధికారి ఎల్.చంద్రకళ మంగళవారం సందర్శించారు. పదో తరగతి విద్యార్థుల అభ్యసన, సామర్థ్యాన్ని పరిశీలించారు. ఫార్మేటివ్ అసెస్మెంట్ 2 పరీక్ష పేపర్లను పరిశీలించారు. తెలుగు, గణితంలో ఎక్కువ మార్కులు వచ్చిన విద్యార్థులకు ఆమె బహుమతులు అందజేశారు. విద్యార్థుల సామర్థ్యానికి అనుగుణంగా బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్, డైట్ ప్రిన్సిపల్ యు.మాణిక్యంనాయుడు, ఇన్‌ఛార్జి హెచ్‌ఎం పి.శ్రీనివాస్, నాగభూషణం పాల్గొన్నారు.

కళా ఉత్సవ్ ప్రారంభం

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక ప్రభుత్వ డైట్‌లో జిల్లా స్థాయి కళా ఉత్సవ్ -2022ను మంగళవారం జిల్లా విద్యా శాఖాధికారి ఎల్.చంద్రకళ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విద్యార్థుల్లో ఉన్న కళాత్మక మైన ప్రతిభా పాటవాలను వెలికితీసేందుకు కళా ఉత్సవ్ దోహద పడుతుందన్నారు. జిల్లాలోని పలు పాఠశాలలకు చెందిన సుమారు వంద మంది విద్యార్థులు ఉత్సవ్‌లో పాల్గొన్నారు. శాస్త్రీయ, జానపద నృత్యాలు, వాయిద్య పరికరాలతో స్వరాలు సృష్టించుట, 2డి, 3డి విజువల్ ఆర్ట్స్ కేటగిరీలో గెలుపొందిన వారికి డిఇఒ బహుమతులు అందజేశారు.

ఆశాల మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-పెందుర్తి, మధురవాడ : ఈ నెల 12,13 తేదీల్లో జరిగే రాష్ట్ర మహాసభలకు సంబంధించిన పోస్టర్‌ను పెందుర్తి పాత పిహెచ్‌సి వద్ద ఆశ కార్యకర్తలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రెసిడెంట్ పద్మ మాట్లాడుతూ, విజయనగరంలో జరిగే మహాసభకు ఆశా కార్యకర్తలు అందరూ హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఆశ కార్యకర్తలు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. నాగమణి, ఉమాదేవి, భవాని తదితరులు పాల్గొన్నారు.

మధురవాడ : విజయనగరంలో ఈ నెల 12, 13 తేదీల్లో జరిగే ఆంధ్రప్రదేశ్ ఆశ కార్మికుల సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం మధురవాడ జోన్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఎం కనకరత్నం, బి.విజయ కోరారు. ఈ మహాసభల సందర్భంగా 12వ తేదీ ఉదయం విజయనగరం రైల్వే స్టేషన్ నుంచి జరిగే భారీ ర్యాలీలో ఆశా కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. మధురవాడ పిహెచ్‌సి వద్ద మహాసభల పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కనకరత్నం, విజయ మాట్లాడుతూ, పెరుగుతున్న ధరలకనుగుణంగా కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, ఆశాలను ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యు.శాంతి, ఎం.పార్వతి, ఎ.అప్పలకొండ, ధనలక్ష్మి, కె.లక్ష్మి పి.సుజాత, సుధ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఆశా కార్యకర్తలు

క్రీడా స్ఫూర్తి అలవర్చుకోవాలి

క్రీడా దుస్తులు అందుకున్న క్రికెటర్లతో రామునాయుడు

ప్రజాశక్తి -భీమునిపట్నం : క్రీడా స్ఫూర్తిని అలవర్చుకోవాలని పిఎసిఎస్ అధ్యక్షులు అక్కరమాని రామునాయుడు క్రీడాకారులకు సూచించారు. స్థానిక జివిఎంసి క్రికెట్ మినీ స్టేడియంలో గత కొద్ది రోజులుగా జరుగుతున్న ఫ్రీడం కప్ క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొన్న తగరపువలస గ్లాడియేటర్స్ జట్టుకు కెప్టెన్ రఘు ఆర్థిక సాయంతో సమకూర్చిన క్రీడా దుస్తులను మంగళవారం రామునాయుడు అందజేశారు.

నేరాలు ఘోరాలు

ఘర్షణలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి -గాజువాక : మద్యం మత్తులో ఇద్దరు వ్యక్తులు మధ్య పెరిగిన మాటల వివాదం ఒకరి మృతికి కారణమైంది. దీనికి సంబంధించి పోలీసుల కథనం ప్రకారం... గాజువాక శ్రీనగర్‌కు చెందిన డి.లక్ష్మణరావు (58) అదే కాలనీకి చెందిన నాగరాజు రోడ్డు మీద వాటర్ బాటిల్ ఏరుకుంటూ స్క్రాప్ షాప్‌కు అమ్ముతుంటారు. మంగళవారం కూడా తెచ్చిన సరుకును స్క్రాప్ దుకాణంలో విక్రయించి వచ్చిన డబ్బులతో ఇద్దరూ మద్యం తాగారు. తర్వాత మద్యం మత్తులో వారి మధ్య మాటల యుద్ధం పెరిగింది. డి.లక్ష్మణరావు భుజంపై చేయిపెట్టి నాగరాజు తోశాడు. దీంతో లక్ష్మణరావు పడిపోయి అక్కడికక్కడే మృతిచెందాడు. పోలీసులు వచ్చి పరిశీలించారు. మృతదేహాన్ని కెజిహెచ్‌కు తరలించారు. నాగరాజును అదుపులో తీసుకుని కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

గుడిసె దగ్ధంపై కేసు

ప్రజాశక్తి-సీతమ్మధార : తాము నివాసముంటున్న గుడిసెను మురళి దగ్గం చేసినట్టు నాలుగోపట్టణ పోలీస్ స్టేషన్లో సోములు ఫిర్యాదు చేశాడు. పోలీసుల కథనం ప్రకారం... జివిఎంసి 26వ వార్డు పరిధి లలితనగర్‌లో శ్యామలమ్మ గుడిని మురళి నిర్వహిస్తున్నాడు. ఆ గుడికి ఎదురుగా ఒక గుడిసెలో సోములు నివసిస్తున్నాడు. సోములుకు, మురళికి పలు విషయాల్లో ఘర్షణ చోటుచేసుకుంటోంది. అయితే సోమవారం సోములు గుడిసె దగ్ధమైంది. తమ గుడిసెను మురళి దగ్గం చేయించినట్టు ఆరోపిస్తూ సోములు పోలీసులకు ఫిర్యాదుచేశాడు. పోలీసులు కేసు నమోదు చేశారు. దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ శ్రీనివాసరావు తెలిపారు.

ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

ప్రజాశక్తి-యంత్రాంగం

భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 66వ వర్ధంతిని మంగళవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

పిఎం పాలెం : భీమిలి నియోజకవర్గ వైసిపి ఎస్‌సి సెల్ ఇన్‌ఛార్జి కనకరాజు సియ్యాద్రి, కుడితి రామారావు ఆధ్వర్యాన ఆరో వార్డు జోనల్ ఆఫీస్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి ముత్తంశెట్టి మహేష్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బొట్టా అప్పలరాజు, పిల్ల కృష్ణమూర్తిపాత్రుడు, పిల్ల సూరిబాబు, పోతిన ఎల్లాజీ, పిల్లా రమణబాబు, గుంటుబోయిన సంజీవ్ యాదవ్, కొండపల్లి వరలక్ష్మి పాల్గొన్నారు.

సిఐటియు ఆధ్వర్యాన మున్సిపల్ కార్మికులు జోనల్ కార్యాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కె.వరలక్ష్మి, పి.వెంకన్న, పి.జాన్, డి.వరలక్ష్మి, కె.అర్జునమ్మ పాల్గొన్నారు. లక్ష్మీవానిపాలెంలో అంబేద్కర్ విగ్రహానికి సిఐటియు ఆధ్వర్యాన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ సీతారాం, కెవిపిఎస్, సిఐటియు నాయకులు కె.నాగరాజు, సిహెచ్ శేషుబాబు, బి.అప్పారావు, జి.సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

మధురవాడ : బాపూజీ నగర్ సేవా సంఘం, కెవిపిఎస్ ఆధ్వర్యాన అంబేద్కర్‌కు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మధురవాడ జోన్ నాయకులు డి సింహాచలం, సిఐటియు నాయకులు డి.అప్పలరాజు, ఆర్.రవికుమార్, ప్రసాద్, బి.సూరిబాబు పాల్గొన్నారు. వాంబే కాలనీలో మున్సిపల్ కార్మికులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కె.రాజు, ఎస్ రమాప్పుడు, బి రాంబాబు పాల్గొన్నారు.

తగరపువలస : సిఐటియు, కెవిపిఎస్ ఆధ్వర్యాన తగరపువలస జంక్షన్, బంగ్లా మెట్ట, సంత పేట ప్రాంతాలతో పాటు గుడివాడ గ్రామంలో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో సిఐటియు భీమిలి జోన్ కార్యదర్శి రవ్వ నరసింగరావు, నాయకులు జె సురేష్, ఎం.శ్రీను, వెంకటలక్ష్మి, గంధవరపు కృష్ణ, మామిడి శివ కుమార్, సోమి వెంకట్, ఇంటి రాంబాబు తది తరులు పాల్గొన్నారు.

వైసిపి ఎస్‌సి సెల్ అధ్యక్షులు సిమ్మల ప్రసన్న, దళిత నాయకుల ఆధ్వర్యాన స్థానిక జంక్షన్‌లో వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు అక్కరమాని రామునాయుడు, వైసిపి నాయకులు ఉప్పాడ నాగేశ్వరరావు, వెంపాడ రమణ, పందిరి విజయ్, తమ్మిన అశోక్, మహేష్ పాల్గొన్నారు.

భీమిలిలో...

వైకెపిసి దళిత నాయకులు ఎ.ప్రకాష్, ఎం.కృష్ణ ఆధ్వర్యాన జివిఎంసి 2, 3 వార్డుల్లో ప్రభుత్వ డైట్, కొండపేట, ఎఎంసి యార్డు ఎదురుగా అంబేద్కర్ కాలనీ వద్ద వర్ధంతి నిర్వహించారు. దళిత సంఘం ఉత్తరాంధ్ర నాయకులు భాగం గోపాలరావు, మాజీ కౌన్సిలర్ కదిరి ఎల్లాజీ, వైసిపి నాయకులు కె.రామ సూరప్పుడు తదితరులు పాల్గొన్నారు. వైసిపి మూడో వార్డు అధ్యక్షులు అల్లిపిల్లి నరసింగరావు ఆధ్వర్యాన ప్రభుత్వ డైట్ వద్ద వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైట్ ప్రిన్సిపల్ యు.మాణిక్యం నాయుడు, వైసిపి ప్రధాన కార్యదర్శి పి.ఎర్రయ్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టిడిపి ఆధ్వర్యాన ప్రభుత్వ డైట్ జంక్షన్, అంబేద్కర్ కాలనీలో వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో టిడిపి నియోజక వర్గ ఇంఛార్జి కోరాడ రాజబాబు, ఎస్‌సి సెల్ నాయకుడు పతివాడ రాంబాబు, పార్టీ నాయకులు గంటా నూక రాజు, డిఎవి రాజు, పాసి నరసింగరావు, కెఎస్ఆర్ కృష్ణారావు, కనకల అప్పలనాయుడు, సంకురుభుక్త జోగారావు తది తరులు పాల్గొన్నారు. పిఎస్ఎం జివిఎంసి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో ఆదర్శ హిందీ ప్రేమీ మండలి అధ్యక్షులు కెఎస్ఆర్ కృష్ణారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీతమ్మధార : ఉత్తర నియోజకవర్గ వైసిపి కార్యాలయంలో ఎస్‌సి సెల్ అధ్యక్షుడు యడ్ల

నివాళులర్పిస్తున్న డిఆర్‌ఎం అనూప్‌కుమార్ సత్పతి

సిద్ధార్థ ఆధ్వర్యాన అంబేద్కర్ చిత్రపటానికి పార్టీ సమన్వయకర్త కెకె.రాజు పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో బాణాల శ్రీనివాస్, అనీల్‌కుమార్‌రాజు, ఆళ్ల లీలావతి, శశికళ, వావిలపల్లి ప్రసాద్, పైడి రమణ, పేడాడ రమణికుమారి పాల్గొన్నారు.

కంచరపాలెం: ఎమ్ఇఎస్ ఎస్‌సి, ఎస్‌టి ఉద్యోగుల అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ వాసు నాయక్ ఆధ్వర్యాన 104 ఏరియాలోని కార్యాలయం వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో సన్నీ రాజ వర్మ, మనోజిత్, ప్రశాంత్, ఎం.సూర్యప్రకాష్, స్వర్ణలక్ష్మి, టి.జయరాం, పి.రమణ, పెద్దాడ కుంచారావు, జి గణేష్, ఒ.శంకరరావు పాల్గొన్నారు.

ములగాడ : 59వ వార్డు పరిధి ఎక్స్ సర్వీస్‌మెన్ కాలనీలో అంబేద్కర్ సేవా సంఘం ఆధ్వర్యాన నిర్వహించిన కార్యక్రమంలో వైసిపి వార్డు అధ్యక్షులు పుర్రె సురేష్ యాదవ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ సునీల్, అంబేద్కర్ సేవా సంఘం సభ్యులు ఎం.పెంటారావు, ధర్మారావు, సంపత్, రవిప్రసాద్, రాజు, సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

ఆరిలోవ : విశాఖ పార్లమెంట్ టిడిపి ఎస్‌సి సెల్ అధ్యక్షులు బుడుమూరు గోవింద్ ఆధ్వర్యాన పెదగదిలి కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఒమ్మి సన్యాసిరావు, 10వ వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి, నాయకులు రాజశేఖర్, గాడి సత్యం, ఒమ్మి పోలారావు, ఏడువాక సన్యాసిరావు, బాదరు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యాన 11వ వార్డు పరిధి అంబేద్కర్‌నగర్‌లోని విగ్రహానికి మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణి, అల్లంపల్లి రాజబాబు, కొరికాన మోహనరావు, గూడపాటి విక్టర్, సత్యాల వెంకట్, పారిపల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు.

13వ వార్డు వార్డు పరిధి ఆరిలోవ కాలనీ శివాజీనగర్‌లో అంబేద్కర్ విగ్రహానికి వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత పూలమాలలు వేశారు. వైసిపి ఎస్‌సి సెల్ ఆధ్వర్యాన జరిగిన కార్యక్రమంలో కెల్ల సత్యనారాయణ, పిల్లి వీర్రాజు, శిరీష, వెంకటరెడ్డి, పాండ్రింకి శ్రీను, బేత దుర్గారావు పాల్గొన్నారు.

సిపిఐ ఆరిలోవ జోన్ ఆధ్వర్యాన అంబేద్కర్‌నగర్‌లోని విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఎస్‌కె.రెహమాన్, కె.లక్ష్మణరావు, దేవుడమ్మ, కాసుబాబు, కె.రమణ, మస్తాన్ పాల్గొన్నారు.

పద్మనాభం : మండలంలోని రెడ్డిపల్లి గ్రామ సచివాలయం ప్రాంగణంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. జెడ్‌పిటిసి సుంకర గిరిబాబు ఆధ్వర్యాన జరిగిన కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఎంపిడిఓ పి.రాధ, ఐఒఆర్‌డి ఉషారాణి, వైసిపి నాయకులు కె.లక్ష్మణరావు, ఈ.రాజేశ్వరి, ఆదిబాబు, బి.సన్యాసినాయుడు, సత్యనారాయణ, ఈశ్వర్రావు, పి చిన్నారావు పాల్గొన్నారు.

ములగాడ : సెయింట్ ఆన్స్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి, సీనియర్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయా దేవి, వాలంటీర్లు పాల్గొన్నారు.

కలెక్టరేట్ : రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడటమే అంబేద్కర్‌కు నిజమైన నివాళి అని పలువురు వక్తలు పేర్కొన్నారు. అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం ఎల్‌ఐసి దరి అంబేద్కర్ విగ్రహం వద్ద పలు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి.సత్యనారాయణమూర్తి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పార్టీ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు, జిల్లా నాయకులు సిఎన్.క్షేత్రపాల్, ఎ.శ్రీనివాసరావు పాల్గొన్నారు. విరసం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంవిఆర్.రాజు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. న్యాయవాది పాకా సత్యనారాయణ, డాక్టర్ బూసి వెంకటరావు పాల్గొన్నారు. టిడిపి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ దక్షిణ ఇన్‌ఛార్జ్ గండి బాబ్జీ పాల్గొన్నారు. ఎపిఇపిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సంస్థ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోషరావు, డైరెక్టర్లు డి.చంద్రం, బి.రమేష్ ప్రసాద్, ఎవిఐ.సూర్యప్రతాప్, సిబ్బంది పాల్గొన్నారు.

ఎంవిపి.కాలనీ : వైసిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు, ఎస్‌సి విభాగం నాయకులు బోణి శివ రామకృష్ణ, జూపూడి ప్రభాకర్‌రావు, మేయర్ హరి వెంకట కుమారి పాల్గొన్నారు. పేదలకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. వాల్తేరు రైల్వే డివిజన్‌లో జరిగిన కార్యక్రమంలో డిఆర్‌ఎం అనూప్ సత్పతి పాల్గొని అంబేద్కర్‌కు ఘన నివాళ్లర్పించారు. విశాఖ పోర్టు అథారిటీ సౌజన్యంతో జరిగిన కార్యక్రమంలో పోర్టు ట్రస్టు ఛైర్మన్ కె.రామ్మోహన్‌రావు పాల్గొన్నారు. కాన్వెంట్ కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. డిప్యూటీ ఛైర్మన్ దుర్గేష్ కుమార్ దూబె, తదితరులు పాల్గొన్నారు. పోర్టు ఎస్‌సి, ఎస్‌టి ఉద్యోగుల సంక్షేమ సంఘం, అధికారుల సంక్షేమ సంఘం సంయుక్తాధ్వర్యాన ఈ కార్యక్రమం జరిగింది. సంఘాల నాయకులు ఎల్‌బి.అప్పన్న, బల్లా శ్రీనివాసరావు, జి.ఉమామహేశ్వరరావు, ఎస్.రాజశేఖర్ పాల్గొన్నారు.

శానిటరీ ఇన్‌స్పెక్టర్ల నియామకం

ప్రజాశక్తి -ములగాడ : జివిఎంసి జోన్-5 పరిధిలోని 40, 58, 59, 60, 61, 62, 63వ వార్డుల్లో పారిశుధ్య సమస్యలపై ఆయా వార్డుల శానిటరీ ఇన్‌స్పెక్టర్లను సంప్రదించాలని ఎఎమ్‌హెచ్‌ఒ రాజేష్ సూచించారు. పారిశ్రామిక ప్రాంతంలో ఏడు వార్డులకు నూతన శానిటరీ ఇన్‌స్పెక్టర్లను నియమించినట్లు తెలిపారు.

వార్డు	శానిటరీ ఇన్‌స్పెక్టర్ పేరు	ఫోన్ నెంబర్
58	రమేష్	9182016630
59	త్రినాధరావు	9948883968
60	సునీల్	9000133003
61	సతీష్	7780424885
62	డి.రవికుమార్	7780237165
63	నవరత్నం	9966600564

కథల సంపుటి ఆవిష్కరణ

ప్రజాశక్తి-సీతమ్మధార: వైజాగ్ స్టీల్‌ప్లాంట్ విశ్రాంత అధికారి సుసర్ల సర్వేశ్వరశాస్త్రి రచించిన 'మాతృదేవోభవ' (కథల సంపుటి), 'నిజమైన స్నేహితులు' (బాలల కథలు) పుస్తకాలను ప్రముఖ రచయిత ద్విభాష్యం రాజేశ్వరరావు, రచయిత ఎస్ఎ.నరసమ్మ మంగళవారం విశాఖ పౌర గ్రంథాలయంలో ఆవిష్కరించారు. పి.నాగలక్ష్మి ప్రార్థనా గీతం ఆలపించారు. విశాఖ రచయితల సంఘం కార్యదర్శి, రచయిత అడపా రామకృష్ణ సభాధ్యక్షులుగా వ్యవహరించారు. మాతృదేవోభవ కథల సంపుటిని రచయిత మేడా మస్తాన్‌రెడ్డి, నిజమైన స్నేహితులు బాలల కథల సంపుటిని బాలబాట బాలల మాస పత్రిక సంపాదకులు కెఎన్‌వి.రమణమ్మ సమీక్షించారు. రచయితలు డాక్టర్ ఎస్.కృష్ణబాబు, జయంతి ప్రకాశ శర్మ, డాక్టర్ మూర్తి, కెఎన్‌వి.ఆంజనేయులు, ఎస్.హనుమంతరావు, శిరేల సన్యాసిరావు, ఆచార్య కె.విశ్వనాథ్, ఘండికోట విశ్వనాథం, సర్వసిద్ధి గురునాథ్, బి.రమణమ్మ రచయిత రచనా శైలిని అభినందించారు. ద్విభాష్యం రాజేశ్వరరావు మాట్లాడుతూ, తెలుగు కథలకు పూర్వ వైభవం వచ్చేలా రచయితలు కృషి చేయాలన్నారు. తెలుగు మనుగడ, రచనలకు ఆదరణ పెరగాలని కోరారు. రచయిత ఎస్ఎస్.శాస్త్రి మాట్లాడుతూ, అంతర్జాల మాధ్యమాల ప్రభావం ఎంత పెరిగినా పుస్తక పఠనానికి ఇంకా ఆదరణ ఉందన్నారు.

ఢిల్లీకి బయలుదేరిన పెన్షనర్లు

ఢిల్లీకి పెన్షనర్లు

ప్రజాశక్తి- కంచరపాలెం : ఢిల్లీలో పెన్షనర్లు చేపట్టిన ధర్నాకు ఇపిఎస్ పెన్షనర్లు ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన సోమవారం రాత్రి బయలుదేరి వెళ్లారు. 7న రామ్ లీలా మైదాన్‌లో ఓపెన్ సెమినార్, 8వ తేదీన జంతర్ మంతర్ వద్ద ధర్నాల్లో వీరు పాల్గొంటారు. దీర్ఘకాలిక సమస్యలైన కనీస పెన్షన్ రూ.9,000 చేయాలని, కరువుభత్యం ఇవ్వాలని, పూర్తి జీతం మీద పెన్షన్ అమలు చేయాలని, భార్యాభర్తలిద్దరికీ మెడికల్ సదుపాయం కల్పించాలనే డిమాండ్‌తో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎపిఆర్‌పిఎ రాష్ట్ర కార్యదర్శి కె.సుధాకరరావు తెలిపారు.

పూర్వ విద్యార్థుల కలయిక

ప్రజాశక్తి - కంచరపాలెం : మునగపాక జిల్లా పరిషత్ హైస్కూల్ 1982 -83 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు మంగళవారం అనకాపల్లి జిల్లా కొండకర్ల ఆవలో కలుసుకున్నారు. ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా కొండకర్ల ఆవ వేదికగా ఆత్మీయ సమావేశం నిర్వహించారు. అప్పట్లో తరగతి గదిలో చేసిన అల్లర్లు, జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కుటుంబాలతో ఆటపాటలతో సరదాగా గడిపారు. ఆవలో బోటింగ్ చేస్తూ మురిసిపోయారు. ఈ కార్యక్రమంలో విల్లూరి జగన్నాధరావు, దాడి నూకరాజు, వెలగా ధర్మసూరి, అప్పలనాయుడు, బొడ్డేడ వెంకట్రావు పాల్గొన్నారు.

కొండకర్ల ఆవలో కలిసిన పూర్వ విద్యార్థులు

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

ప్రజాశక్తి - ములగాడ : కేవలం పొదుపు, అప్పులతో ఆగకుండా ఆరోగ్యం, జీవనోపాధి, బీమా, విద్యా కార్యక్రమాల్లో కూడా పొదుపు సంఘాల మహిళలు ముందడుగు వేయడం చాలా ఆనందంగా ఉందని కోరమాండల్ హెచ్ఆర్ మేనేజర్ శ్రీనివాస్, హెచ్‌పిసిఎల్ హెచ్ఆర్ సిజిఎం కె.నాగేష్ పేర్కొన్నారు. ధాన్ ఫౌండేషన్ ఆధ్వర్యాన మల్కాపురం కళంజియ సమాఖ్య మహాసభ మంగళవారం కోరమాండల్ సమీపంలోని జివిఎంసి గ్రౌండ్‌లో నిర్వహించారు. ముందుగా మల్కాపురం మరిడిమాంబ కళ్యాణ మండపం నుంచి గ్రౌండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్, నాగేష్ మాట్లాడుతూ, అన్ని రంగాల్లో స్త్రీలు ముందుండాలని కోరారు. వారికి ఈ పొదుపు సంఘాలు అండగా నిలబడడాన్ని కొనియాడారు. ధాన్ ఫౌండేషన్ పూర్వ రీజనల్ కో-ఆర్డినేటర్ రమాప్రభ మాట్లాడుతూ, మహిళలు వృత్తి శిక్షణ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని తద్వారా జీవనోపాధి మెరుగుకు కృషి చెయ్యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ రీజనల్ కో ఆర్డినేటర్ శైలజ, 60వ వార్డు కార్పొరేటర్ సురేష్, సమాఖ్య ఆడిటర్ చలపతిరావు, బ్యాంక్ ఆఫ్ ఇండియా గాజువాక చీఫ్ మేనేజర్ ఆదిత్య, సమాఖ్య కో ఆర్డినేటర్ సుభాషిణి, సమాఖ్య నాయకులు ఆదిలక్ష్మి, రెయ్యమ్మ, సరోజినీ, నూకరత్నం తదితరులు పాల్గొన్నారు.

జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న నాగేష్

తోపుడు బండ్లు, చిల్లర వర్తకుల మహాసభ

ప్రజాశక్తి-కంచరపాలెం : తోపుడు బండ్లు, చిల్లర వర్తకుల కార్మిక సంఘం (సిఐటియు) 8వ జిల్లా మహాసభలు కంచరపాలెంలోని సిఐటియు ఆఫీసులో మంగళవారం జరిగాయి. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా పి.మూర్తి, ఎ.సింహాచలం, గౌరవాధ్యక్షులుగా పి.వెంకటరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా జి.మురళి, సహాయ కార్యదర్శిగా బి.అప్పారావు, ఉపాధ్యక్షులుగా డి.రవి, వి.అప్పారావు, ట్రెజరర్‌గా ఒ.అప్పారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సభనుద్దేశించి సిఐటియు జిల్లా అధ్యక్షులు కెఎమ్.శ్రీనివాసరావు మాట్లాడారు. చిల్లర వర్తకులకు కేరళ ప్రభుత్వం మాదిరిగా స్టేట్ బోర్డును ఏర్పాటు చేసి సంక్షేమ చట్టం చేయాలని మహాసభలో తీర్మానం చేశారు.

ప్లాస్టిక్ కవర్ల నిషేధంపై అవగాహన

ప్రజాశక్తి -కంచరపాలెం : జివిఎంసి జోన్-5 కమిషనర్ ఆర్‌జివి.కృష్ణ, సహాయ వైద్యాధికారి డాక్టర్ అల్లాడి రాజేష్ ఆధ్వర్యాన 49వ వార్డు పరిధి అయ్యప్పనగర్‌లోని వైభవ్ ఫంక్షన్ హాల్‌లో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వార్డులోనున్న అన్ని విభాగాల సెక్రటరీలు, వాలంటీర్లతో వారు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉద్యోగాలను నిర్వర్తించాలన్నారు. తడి, పొడి, ప్రమాదకరమైన చెత్తను ప్రజలు వేరుచేసి ఇచ్చేలా చూడాలని, ప్లాస్టిక్ కవర్లను పూర్తి స్థాయిలో నిర్మూలించేలా, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జోన్-5 ఎఎస్ఎన్ జనార్దన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్‌కు నివాళులర్పించారు.

నాణ్యతతో ప్రమాదాల కట్టడి

ప్రజాశక్తి -మధురవాడ : పారిశ్రామిక రంగంలోని ప్రతి విభాగంలో నూరు శాతం నాణ్యతా ప్రమాణాలు పాటిస్తే ప్రమాద అవకాశాలను కట్టడి చేయవచ్చని హోమీబాబా నేషనల్ ఇనిస్టిట్యూట్ సీనియర్ ప్రొఫెసర్, బార్క్ రియాక్టర్ గ్రూప్ విశ్రాంత అధికారి, అణుశక్తి విభాగం రాజారామన్న ఫెలో డాక్టర్ ప్రభాకర్ వి.వరే పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం మంగళవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన "ఇంజినీరింగ్ సిస్టమ్ రిలయబిలిటి, రిస్క్ ఎస్సెస్మెంట్ రిస్క్ మేనేజ్మెంట్" అనే అంశంపై ప్రసంగించారు. ప్రపంచంలోని పారిశ్రామిక రంగంలో సంభవించే ప్రమాదాలు ఎక్కువగా మానవ తప్పిదాల వల్లే జరుగుతున్నాయని, వీటిని నివారించడానికి ప్రత్యేక శ్రద్ధ అవసరం అన్నారు. దేశంలో అణువిద్యుత్తు కేంద్రాలను ప్రారంభించినప్పుడు తాము తీసుకున్న జాగ్రత్తల కారణంగా ఏ విధమైన అవరోధాలు లేకుండా నేడు క్రమేపి అణు విద్యుత్తు కేంద్రాలను విద్యుత్తు అవసరాలకు తగిన విధంగా పెంచుకోగలుగుతున్నామని వివరించారు.

క్రీడలతో ఉల్లాసం : అమర్‌నాథ్

ప్రజాశక్తి -మధురవాడ : క్రీడల ద్వారా మానసిక, శారీరక ఉల్లాసాన్ని పొందవచ్చుని మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. డాక్టర్ టి 20 ప్రీమియర్ 2022 మ్యాచ్‌ను మంగళవారం గీతం యూనివర్సిటీ గ్రౌండ్‌లో నిర్వహించారు. క్రీడాకారులను ఆయన పరిచయం చేసుకున్నారు. అనంతరం కాసేపు క్రికెట్ ఆడి క్రీడాకారులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృత్తి రీత్యా నిత్యం బిజీగా ఉండే వైద్యులకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో మేలు చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం అధినేత ఎం.శ్రీభరత్, ఏపీ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు పైడా కృష్ణప్రసాద్, డ్రీమ్జ్ స్పోర్ట్స్ అధినేత అనిల్ పెండాల, శ్రావణ్ షిప్పింగ్ అధినేత జి.సాంబశివరావు, ఆంధ్ర మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి బుచ్చిబాబు, డాక్టర్ టిడిఆర్ రెడ్డి, పల్స్ ఫార్మాసూటికల్స్ బిజినెస్ హెడ్ బిహెచ్ఎన్ చంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం డాక్టర్స్ టి20 ఛాంపియన్‌గా నిలిచిన జట్టు కెప్టెన్, సభ్యులను సత్కరించి ట్రోఫీ, మెడల్స్, సర్టిఫికెట్లను అందజేశారు.

బిసి గర్జనకు తరలిన నేతలు

ప్రజాశక్తి-పద్మనాభం : ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విజయవాడలో నిర్వహిస్తున్న బిసి గర్జన సభకు పద్మనాభం మండలంలోని పలు గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు మండల వైసిపి అధ్యక్షులు కోరాడ లక్ష్మణరావు ఆధ్వర్యాన రెండు బస్సుల్లో తరలివెళ్లారు.

ప్రయివేటు పాఠశాలల సమస్యలపై వినతి

ప్రజాశక్తి- గాజువాక : గాజువాకలోని ప్రయివేట్ పాఠశాలల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రయివేట్ పాఠశాలల సంక్షేమ సంఘం చైర్మన్ సుందర్ రామ్‌కు జిప్సా నాయకులు భాస్కర్‌రావు మంగళవారం గాజువాకలో వినతిపత్రం అందజేశారు. ప్రయివేట్ పాఠశాలల రెన్యువల్ 10 సంవత్సరాలకు పెంచాలని, భవన యజమానికి, కరస్పాండెంట్‌కు అగ్రిమెంటు రిజిస్ట్రేషన్ లేకుండా చూడాలని, పాఠ్యపుస్తకాలు ముందుగానే అందుబాటులో ఉంచాలని కోరారు.

పేదలకు కార్పొరేట్ వైద్యం అందాలి : మేయర్

ప్రజాశక్తి - ఆరిలోవ : ప్రతి పేదవానికీ కార్పొరేట్ వైద్యం అందేలా చారిటబుల్ ట్రస్ట్ యాజమాన్యాలు కృషి చేయాలని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి విజ్ఞప్తి చేశారు. జివిఎంసి 11వ వార్డు పరిధి డ్రైవర్స్ కాలనీలో శంకర్ ఫౌండేషన్, ఆత్మ సంతృప్తి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యాన మంగళవారం ఏర్పాటుచేసిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, ఇటువంటి శిబిరాలు ప్రతి మురికివాడలో ఏర్పాటుచేస్తే పేదలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ శిబిరాన్ని నిర్వహించిన ట్రస్టులను అభినందించారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణి, వైద్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

స్టాల్స్ పెంచాలని వినతి

ప్రజాశక్తి -ఆనందపురం : ఆనందపురం వ్యవసాయ మార్కెట్ యార్డులో స్టాల్స్ పెంచి రైతులు వ్యవసాయ ఉత్పత్తులను నిల్వ చేసే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ మల్లికార్జున భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎలమంచిలి సూర్యనారాయణ, వైస్ చైర్మన్ బోని అప్పలనాయుడు, డైరెక్టర్ రౌతు శ్రీను మాట్లాడుతూ, రైతులు పండించిన పంటలను సకాలంలో అమ్ముకోలేక తక్కువ ధరకే దళారులకు ఇవ్వాల్సిన పరిస్థితి నెలకొందని తెలిపారు. ఆనందపురంలో వ్యవసాయ ఉత్పత్తులను నిలవ చేసుకునేందుకు సుమారు 150 స్టాల్స్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. దీనికి మార్కెట్ గొడౌన్ సమీపంలో సుమారు 50 సెంట్లు స్థలం కేటాయించాలని, వ్యవసాయ మార్కెట్ బయట 11 స్టాల్స్ ఏర్పాటుచేయాలని కోరారు. కలెక్టర్ స్పందిస్తూ అదనపు స్టాల్స్‌కు 30 సెంట్లు స్థలం కేటాయించడానికి పరిశీలిస్తున్నట్లు తెలిపారు.

800 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-ఆనందపురం : ఆనందపురం మండలం పెద్దిపాలెం గ్రామంలో ఓం సుభీభవ మందుల షాపు, శ్రీ శుభ బలరాం సేవా ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో సుమారు 800 మందికి బిపి, సుగర్, కీళ్ల నొప్పులు తదితర వ్యాధులకు వైద్య పరీక్షలు జరిపి రూ.50 వేలు విలువచేసే మందులను అందజేసినట్లు ఓం సుభీభవ మందుల షాపు అధినేత మజ్జి సూరిబాబు, కోరాడ ఆదినారాయణ తెలిపారు. డాక్టర్ కుప్పిలి సురేష్‌బాబు, ప్రజా వైద్యులు అరవింద్, అసరా జబీన్, సుగుణ, ఎం.వాసు, డి.లక్ష్మణ వైద్య సేవలందించారు. ముందుగా దళిత నాయకుడు ఉప్పాడ అప్పారావు, గ్రామ సర్పంచ్ బావిశెట్టి భారతమ్మ, ప్రభుత్వ న్యాయవాది మరుపల్లి చిన్నయ్యపాత్రుడు, శుభ బలరాం సేవా ట్రస్ట్ చైర్మన్ ప్రసాదరావు పట్నాయక్, కోరాడ ఆదినారాయణ, మజ్జి సూరిబాబు అంబేద్కర్ విగ్రహానికి పూల మాలల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి పి.శివ కుమార్, జిల్లా మత్స్యకారుల అధ్యక్షులు వాసుపల్లి శ్రీహరి, గ్రామ పెద్దలు కూరాకుల వెంకటేష్, సీనియర్ మహిళా నాయకులు యేలూరి ధర్మవతి, దళిత నేత లావేటి జగన్నాధరావు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఇళ్ల పట్టాల పంపిణీ

ప్రజాశక్తి - ఆరిలోవ : జివిఎంసి 13వ వార్డులోని మూడు, ఎనిమిది సచివాలయాల పరిధిలో రెండో విడత జగనన్న ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకు వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు వైసిపి ఇన్‌ఛార్జి కెల్ల సత్యనారాయణ, మహిళా అధ్యక్షులు శిరీష, పిల్లి వీర్రాజు, డాక్టర్ నాయుడు పాల్గొన్నారు.

వైజాగ్ - చెన్నయ్ ఇండస్ట్రియల్ కారిడార్

భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలి

కలెక్టర్‌కు సిపిఎం జిల్లా కార్యదర్శి లోకనాథం వినతి

ప్రజాశక్తి-అనకాపల్లి

జిల్లాలోని నక్కపల్లి మండలం చందనాడ గ్రామంలో వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్‌కు ప్రభుత్వం సేకరించిన 61.23 ఎకరాల భూమికి సంబంధించి నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం డిమాండ్ చేశారు. ఈ మేరకు లోకనాథం కలెక్టర్ రవి పఠాన్ శెట్టికి మంగళవారం వినతి పత్రం సమర్పించారు. చందనాడలో 26 నిరుపేద దళిత కుటుంబాలకు 1975లో సర్వే నెంబర్లు 135/3 నుండి 138/10, 120/1 నుండి 120/3, 65/2 నుండి 65/3లో 43.23 ఎకరాల డి ఫారం పట్టాలు ఇచ్చారని తెలిపారు. ఆ భూముల్లో లబ్ధిదారులు వ్యవసాయంతో పాటు గుల్ల బట్టీలు ఏర్పాటు చేసుకుని సున్నం ముగ్గు తయారు చేసి దానిపై ఆధారపడి జీవిస్తున్నారని పేర్కొన్నారు. ఇదే రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 120/5లో 18 ఎకరాల భూమిని ఆరు దళిత కుటుంబాలకు ఇచ్చారని తెలిపారు. ఈ భూమి తప్పా వేరే జీవనాధారం లేదన్నారు. వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్‌కు భూములు కోల్పోయిన ఈ దళిత వెనుకబడిన నిరుపేదలకు నష్ట పరిహారం తక్షణమే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రజలకు ప్రభుత్వ పథకాల కరపత్రాలు అందిస్తున్న మంత్రి, ఎంపీ

వినతిపత్రం ఇస్తున్న సిపిఎం, ప్రజా సంఘాల నాయకులు

హోంగార్డుల సంక్షేమానికి కృషి

వ్యవస్థాపక దినోత్సవంలో ఎస్‌పి గౌతమిశాలి

శ్వేత పావురాన్ని ఎగురవేస్తున్న ఎస్‌పి గౌతమి శాలి

ప్రజాశక్తి-అనకాపల్లి

హోంగార్డుల సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు జిల్లా ఎస్‌పి గౌతమిశాలి అన్నారు. స్థానిక ఎస్పీ కార్యాలయ ప్రాంగణంలో మంగళవారం హోంగార్డుల 60వ వ్యవస్థాపక దినోత్సవం నిర్వహించారు. ముందుగా హోంగార్డుల పెరేడ్‌ను పరిశీలించి గౌరవ వందనాన్ని స్వీకరించారు. శ్వేత పావురాన్ని గాలిలో ఎగురవేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పోలీసులకు అత్యవసర సమయాల్లో సహకరించేందుకు ఏర్పడిన హోంగార్డుల వ్యవస్థ పోలీసులతో సమానంగా విధులు నిర్వహిస్తూ అందరి మన్ననలు పొందుతుందని తెలిపారు. ప్రస్తుతం అనకాపల్లి, అల్లూరి జిల్లాల్లో 690 మంది హోంగార్డులు ఉండగా వారిలో 89 మంది మహిళ హోంగార్డులు ఉన్నట్లు చెప్పారు. ట్రాఫిక్ విధులు, రాత్రి గస్తీ, శాంతి భద్రతల పరిరక్షణలో విశేష కృషి చేస్తున్నారని అభినందించారు. అనారోగ్యంతో మరణించిన హోంగార్డుల కుటుంబాలకు రావలసిన అన్ని బెనిఫిట్స్ అందేలా చర్యలు తీసుకుంటున్నామని, వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తున్నామని తెలిపారు. జిల్లా అదనపు ఎస్పీ విజయభాస్కర్ మాట్లాడుతూ నిబద్ధత, క్రమశిక్షణ, అంకిత భావంతో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హోంగార్డ్ ఆర్ఐ దాడి కోటేశ్వరబాబు, ఎస్బి సిఐ అప్పలనాయుడు, ఆర్ఐలు రామకృష్ణ, వెంకట్రావు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత

ప్రజాశక్తి-అనకాపల్లి

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి రెండింటికీ ప్రాధాన్యత ఇస్తున్నట్లు రాష్ట్ర పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బివి సత్యవతి అన్నారు. జీవీఎంసీ 84వ వార్డు పరిధి కోట్ని వీధిలో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జగనన్న ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులకు గోరుముద్దలు తినిపించారు. కోరుకొండ రాఘవ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పలక యశోద రవి, వైసిపి రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్, పట్టణ అధ్యక్షులు మందపాటి జానీ, నాయకులు పలక రవి, జాజుల రమేష్, ఏవి రత్నకుమారి, కొణతాల మురళీకృష్ణ, కోరుకొండ రమేష్, బొడ్డేడ శివ, మొగలపల్లి రవితేజ, జోనల్ కమిషనర్ కనకమహలక్ష్మి, తహశీల్దార్ గంగాధరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టరు మౌనిక, వైద్య సిబ్బంది

90 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి -వడ్డాది

ఏపి ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో బుచ్చయ్యపేట మండలం మంగళపురం గ్రామంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వడ్డాది పిహెచ్‌సి వైద్యాధికారి ఆర్.మౌనిక 90 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. జిల్లా రిసోర్స్ పర్సన్ ఎస్.గోవిందారావు హెచ్ఐవి, టిబి వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కంటే వెంకట పద్మరేఖ, ఎఎన్ఎం రమణమ్మ, చైల్డ్ ఫండ్ ఇండియా వర్కర్స్ ఎం.రత్న కుమారి, పి.ఉద్దిపా, ఆశా, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాలో లోపాలను సరిచేయాలని వినతి

ప్రజాశక్తి- మునగపాక రూరల్

ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఓటర్ల లిస్టులో ఉన్న అవకతవకలను సరిచేయాలని సిపిఎం నాయకులు ఎస్.బ్రహ్మాజీ, ఆళ్ల మహేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం సీనియర్ అసిస్టెంట్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 100కు పైగా దరఖాస్తులను పరిశీలిస్తే అర్హులైన వారివి ఓట్లు లేని పరిస్థితులు ఉండగా, డబల్ ఎంట్రీలు, తప్పుడు ఎంట్రీలతో పాటు, అనర్హుల పేర్లు ఓటర్ లిస్టులో నమోదై ఉన్నాయని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారికి రసీదులు ఇయితే ఇచ్చారుగాని లిస్టులో పేర్లు లేకపోవడం వలన అర్హత కలిగిన పట్టభద్రులు నిరాశకు గురవుతున్నారని పేర్కొన్నారు. అధికారులు స్పందించి తక్షణమే ఓటర్ లిస్ట్‌ను సరిచేసి కొత్త లిస్టును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు టెక్కలి జగ్గారావు, ఆళ్ల సూరిబాబు పాల్గొన్నారు.

భవన నిర్మాణాల వేగవంతానికి చర్యలు

ప్రజాశక్తి-అచ్యుతాపురం

ప్రభుత్వం మంజూరు చేసిన భవనాల నిర్మాణాలను సకాలంలో పూర్తి చేయాలని ఎలమంచిలి ఎమ్మెల్యే యువి.రమణమూర్తి రాజు ఆదేశించారు. అచ్యుతాపురం మండల పరిషత్ సమావేశం మంగళవారం ఎంపిపి కోన సంధ్య అధ్యక్షతన జరిగింది. ఇందులో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలలో నిర్మించ తలపెట్టిన రైతు భరోసా కేంద్రాలు, గ్రామ సచివాలయాలు, ఆరోగ్య కేంద్రాలు, జగనన్న కాలనీలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సకాలంలో పనులు పూర్తి చేసిన వారికి వెంటనే పేమెంట్లు అవుతాయని చెప్పారు. ఎవరైనా అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో విజయలక్ష్మి, జెడ్పిటిసి సభ్యులు లాలం రాంబాబు, జెడ్పీ కో ఆప్షన్ సభ్యులు నర్మల కుమార్, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

రైతులు, క్లస్టర్ ఇన్‌ఛార్జులకు శిక్షణ

ప్రజాశక్తి- కె.కోటపాడు

మండలంలోని మేడిచర్ల రైతు భరోసా కేంద్రంలో రైతులకు, క్లస్టర్ ఇన్‌ఛార్జులకు మంగళవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్ మాట్లాడుతూ మండలంలోని ఐదు క్లస్టర్లలో ధాన్యం సేకరణ జరుగుతుందని, రైతులు వారికి దగ్గరలో ఉన్న క్లస్టర్ల వద్దకు ధాన్యం విక్రయించుకోవచ్చని చెప్పారు. ఇందుకోసం ప్రతి క్లస్టర్లో ఐదుగురు సిబ్బంది విధులు నిర్వహిస్తారన్నారు. రైతులకు కావలసిన గోనె సంచులు, హమాలీలు, వాహన సదుపాయాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూడి నారాయణమూర్తి, బొడ్డు వెంకటరమణ, ఆదిరెడ్డి వెంకట్రావు, వెలుగు ఏపిఎం లక్ష్మి, కార్యదర్శులు, వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

ప్రజా సేవలో ఎల్లప్పుడూ ముందుంటాం

ముత్యాల గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ అధినేత వెంకటేశ్వరరావు

మాట్లాడుతున్న ముత్యాల వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-అనకాపల్లి

ప్రజలకు సేవ చేయడంలో ముత్యాల కుటుంబం ఎల్లప్పుడూ ముందుంటుందని ముత్యాల గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ అధినేత ముత్యాల వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం స్థానిక మెయిన్ రోడ్డులో జరిగిన ఎమ్మెస్ రావు షాపింగ్ మాల్ 23వ వార్షికోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయనకు షాపింగ్ మాల్ సిబ్బంది, ఎంవిఆర్ యువసేన ప్రతినిధులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి ఇచ్చిన ప్రోత్సాహంతో వ్యాపారాలు నిర్వహిస్తూ పదిమంది జీవనోపాధికి కృషి చేస్తున్నామన్నారు. ప్రస్తుతం ఎమ్మెస్ రావు షాపింగ్ మాల్‌లో 200 మంది పనిచేస్తున్నారని, ముత్యాల గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ ద్వారా వందలాది మందికి ఉపాధి కల్పిస్తున్నామని చెప్పారు. ఎటువంటి లాభాపేక్ష లేకుండా ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజాసేవ చేస్తున్నామన్నారు. ఈ నెల 17న నరసింగరావుపేట తమ స్వగృహం వద్ద లక్ష 50 వేల మందితో వెంకటేశ్వర కళ్యాణోత్సవం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎనిమిది రాష్ట్రాల నుంచి, 9 దేశాల నుంచి, సినీ రాజకీయ రంగ ప్రముఖులు హాజరవుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంవిఆర్ కుమారుడు సంజయ్, ఎమ్మెస్ రావు షాపింగ్ మాల్ అధినేత ఎమ్మెస్ రావు, ఎం.శ్రీనివాస్, ఎంవిఆర్ యువసేన ప్రతినిధులు పాల్గొన్నారు.

9న అభివృద్ధి ప్రణాళికల తయారీపై శిక్షణ

ప్రజాశక్తి- దేవరాపల్లి : మండల పరిషత్ అభివృద్ధి ప్రణాళికల తయారీపై ఈ నెల 9న శిక్షణా కార్యక్రమం జరుగుతుందని ఇన్‌ఛార్జి ఎంపిడిఒ జివి.రమణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి అధ్యక్షతన ఇది జరుగుతుందని పేర్కొన్నారు. ఈ శిక్షణకు ఎంపిటిసిలు, మండల పరిషత్ కో -ఆప్షన్ సభ్యులు, సర్పంచులు, మండల స్థాయి అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు హాజరు కావాలని కోరారు.

షిరిడీ సాయి ఆలయ నిర్మాణానికి రూ.50 వేల విరాళం

ప్రజాశక్తి- కె.కోటపాడు

మండలం కొరువాడ గ్రామంలో షిరిడీ సాయి ఆలయం, శివాలయ ధ్వజస్తంభం నిర్మాణానికి టిడిపి మాడుగుల నియోజకవర్గ నాయకులు పైలా ప్రసాదరావు రూ.50 వేలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా పైలాకు గ్రామ నాయకులు, టిడిపి కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సింగంపల్లి నారాయణమూర్తి, టిడిపి గ్రామ అధ్యక్షుడు చీపురుపల్లి రామారావు, పాల సంఘం అధ్యక్షుడు రెడ్డి రమణ, టిడిపి నాయకులు సింగంపల్లి దేముడుబాబు, కక్కల రమణ, బోజంకి రాము, కర్రి అక్కునాయుడు, సింగంపల్లి సత్తిబాబు, కిల్లి సత్తిబాబు, చిటిమిరెడ్డి ఈశ్వరరావు, సింగంపల్లి శంకర్రావు, కక్కల అప్పలరాజు, రంధి కోటేశ్వరరావు, కక్కల ఈశ్వరరావు, సింగంపల్లి భూషణ్, చిటిమిరెడ్డి పైడితల్లి, రెడ్డి అర్జున్, కింతాడ మాజీ సర్పంచ్ బండారు నరసింహనాయుడు పాల్గొన్నారు.

పంట కోత ప్రయోగాలు చేస్తున్న దృశ్యం

పంట కోత ప్రయోగాల పరిశీలన

ప్రజాశక్తి-సబ్బవరం : మండలంలోని సబ్బవరం పంచాయతీలో వరి పంట కోత ప్రయోగాన్ని అనకాపల్లి జిల్లా ఆర్థిక గణాంక అధికారి జి.రామారావు మంగళవారం పరిశీలించారు. ముందుగా గుర్తించిన 5 × 5 మీటర్ల వరి పంటలో వచ్చిన దిగుబడి ధాన్యాన్ని పరిశీలించగా 9.630 కిలోలు రావడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. దాదాపు ఎకరాకు 20 బస్తాలు దిగుబడి వరకు రావచ్చని అంచనా వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి పంట దిగుబడులను అంచనా వేయటానికి నిర్దేశించిన పంట కోత ప్రయోగాలను చేస్తున్నట్లు తెలిపారు. దీని వల్ల రైతులకు ప్రధానమంత్రి పంట నష్టం పరిహారం పొందేందుకు అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్థిక గణాంకశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ చంద్రశేఖర్, ఉప గణాంకాధికారి రాజేశ్వరరావు, మండల వ్యవసాయాధికారి పోతల సత్యనారాయణ, లావణ్య, జానకి తదితరులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న సిపిఐ నాయకులు

జగనన్న ఇళ్లకు రూ.5 లక్షలు ఇవ్వాలని ధర్నా

ప్రజాశక్తి- కె.కోటపాడు : జగనన్న గృహ నిర్మాణానికి లబ్ధిదారులకు రూ.5 లక్షల చొప్పున మంజూరు చేయాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యాన మండల కేంద్రంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దారుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి గొర్లె దేముడు బాబు మాట్లాడుతూ ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఇచ్చే సాయం సరిపోక, అదనపు భారం భరించలేక చాలామంది ఇల్లు కట్టుకోలేదని, చాలా గృహాలు పునాదులకే పరిమితమయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వేచలపు కాసుబాబు, రెడ్డిపల్లి అప్పలరాజు, రెడ్డి అప్పలనాయుడు, పొంతపల్లి రామారావు, ఇల్లాకు రాము, సీమసీరి సూర్యనారాయణ, దమ్ము ముత్యాలనాయుడు, ఎస్.రామునాయుడు తదితరులు పాల్గొన్నారు.

అదుపు తప్పి లారీ బోల్తా

ప్రజాశక్తి-వడ్డాది

బుచ్చయ్యపేట మండలం వడ్డాది- కస్పారోడ్డులో మంగళవారం సాయంత్రం సరుగుడు లోడుతో వెళ్తున్న లారీ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఇద్దరుకు గాయాలయ్యాయి. స్వల్ప గాయాలతో బయటపడడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. గౌరీపట్నం నుండి రాజమండ్రి సరుగుడు లోడుతో వెళుతుండగా వడ్డాది సమీపంలోని కస్పా పొలాల్లో లారీ అదుపుతప్పి బోల్తా పడింది. లారీ డ్రైవర్‌కి మరో వ్యక్తికి గాయాలు కాగా, వారిని చోడవరం ఆసుపత్రికి తరలించారు. వడ్డాది వంతెన శిథిలం అవడంతో చోడవరం వైపు వెళ్లే వాహనాలన్నీ కస్పా రోడ్డులోనే వెళుతున్నాయి. రోడ్డు ఇరుకుగా ఉండడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి.

సిఎం సహాయ నిధి చెక్కు అందజేత

ప్రజాశక్తి - కశింకోట

ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ మంజూరైన రూ.2 లక్షల చెక్కును తాళ్ళపాలెం గ్రామానికి చెందిన రెడ్డి లిఖితకు రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ చేతుల మీదుగా మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు లగిశెట్టి గణేష్, పాల సంఘం అధ్యక్షుడు గుమ్మడి నారాయణరావు పాల్గొన్నారు.

'వైసిపి అవినీతిని ఎండగట్టాలి'

ప్రజలతో మాట్లాడుతున్న మాజీ మంత్రి బండారు తదితరులు

ప్రజాశక్తి-సబ్బవరం

వైసిపి ప్రభుత్వ అవినీతిని ఎండగట్టాలని మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి పిలుపునిచ్చారు. మండలంలోని మొగలిపురం గ్రామంలో మాజీ ఎంపిటిసి గండి రవికుమార్ ఆధ్వర్యాన ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బండారు మాట్లాడుతూ ప్రతి కార్యకర్త ప్రజల వద్దకు వెళ్లి ఎపికి ప్రత్యేక హోదాను నీరుగార్చడం, చంద్రన్న పెళ్లి కానుక నిలిపి వేత, ఇసుక అక్రమ అమ్మకాలు, భూకబ్జాలు తదితర అంశాలపై చైతన్యం చేయాలని సూచించారు. మాజీ ఎంపిటిసి గండి రవికుమార్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం హయాంలో రోడ్లు ఛిద్రమై అనేక మంది రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి తమరాన సన్యాసమ్మ బంగారు నాయుడు, మాజీ జడ్పిటిసి గేదెల సత్యనారాయణ, టిడిపి మండల అధ్యక్షులు మిడతాడ మహాలక్ష్మి నాయుడు, నాయకులు కోటాన అప్పారావు, గండి దేముడు, పల్లా తాతారావు, కోరాడ శ్రీను, అంగటి నానాజీ పాల్గొన్నారు.

కోటవురట్ల : మండలంలో వెంకటాపురం గ్రామంలో నిర్వహించిన ఇదేం కర్మ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత తొలుత అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో వైసిపి నిర్వహిస్తున్న బిసి గర్జన కార్యక్రమంపై విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా మాట్లాడుతూ, ప్రభుత్వ సలహాదారులు, ప్రధాన కార్యదర్శిలందరినీ రెడ్డిలను పెట్టుకుని బిసి గర్జన పేరుతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మోసం చేస్తున్నారన్నారు. టిడిపి ప్రభుత్వంలో బీసీలకు కార్పొరేషన్ ద్వారా 50శాతం సబ్సిడీతో రుణాలు అందజేశామన్నారు. వైసీపీ ప్రభుత్వంలో వెనుకబడిన తరగతులతో పాటు రాష్ట్ర ప్రజలందరూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు జానకి శ్రీను, ఎంపిపి సకల రమణమ్మ, సీనియర్ నాయకులు, వెచలపు జనార్ధన్, మాజీ సర్పంచ్ కాళ్ళ శ్రీనివాసరావు, టిడిపి మండల యూత్ అధ్యక్షులు తిరుపతిరావు, బికేపల్లి సర్పంచ్ లింగన్న నాయుడు, కొడవటిపూడి ఎంపిటిసి సభ్యులు సూర్య ప్రకాష్, భాస్కర్‌రావు, టిడిపి వాణిజ్య విభాగపు అధ్యక్షులు సుంకర బాబ్జి పాల్గొన్నారు.

నర్సీపట్నంరూరల్ : పట్టణంలో అయ్యన్న తనయుడు, కౌన్సిలర్ చింతకాయల రాజేష్ ఆధ్వర్యంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. జగన్ రెడ్డి ప్రభుత్వం బీసీల అణచి వేతకు పాల్పడుతుందని నినాదాలు చేశారు. అయ్యన్న స్వగృహం నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ శివపురం, ఐదు రోడ్ల జంక్షన్ మీదుగా అబీద్ సెంటర్ చేరుకొని అక్కడ నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు సాగింది. అనంతరం ఆర్డీవో కార్యాలయ ఏఒకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం బిసిలకు అన్యాయం చేసిందన్నారు. 900 నామినేటెడ్ పోస్టుల్లో 800 పోస్టులు రెడ్డిలకే కేటాయించారన్నారు. చంద్రన్న బీమా, స్టడీ సర్కిళ్లు, పెళ్లికానుక వంటివి రద్దు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం జెడ్పీటీసి సుకల రమణమ్మ, మండల టీడీపీ అధ్యక్షులు లాలం శ్రీరం గస్వామి, కౌన్సిలర్లు, మాజీ ఎంపిపిలు, జెడ్పీటీసీలు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కోటవురట్ల మండలం వెంకటాపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న అనిత, టిడిపి కార్యకర్తలు

అవుట్ సోర్సింగ్ పోస్టులను

ఎపిసిఒఎస్ ద్వారా భర్తీ చేయాలని ధర్నా

జివిఎంసి జోనల్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న కార్మికులు

ప్రజాశక్తి-అనకాపల్లి

జివిఎంసి ప్రజారోగ్య విభాగంలోని పొరుగు సేవ పద్ధతిలో పనిచేస్తున్న సిబ్బందిలో ఏర్పడిన ఖాళీ పోస్టులను ఎపిసిఒఎస్ ద్వారా భర్తీ చేయాలని కోరుతూ స్థానిక జోనల్ కార్యాలయం వద్ద మంగళవారం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు గంటా శ్రీరామ్ మాట్లాడుతూ అనకాపల్లి జోన్లో 170 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఈ పోస్టులను రిటైర్మెంట్ అయిన వారి, మృతి చెందిన, సిక్ లీవ్ రిటైర్మెంట్ అయిన వారి వారసులతో భర్తీ చేయాలని కోరారు. పొరుగు సేవలు పేరుతో బయటి వారిని నియమిస్తే ఊరుకునేది లేదని, సమ్మె చేసేందుకు వెనుకాడేది లేదని హెచ్చరించారు. అనంతరం జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎ.బాలకృష్ణ, వై.ఏసురాజు, పి.గోవింద, ఆర్.సత్యనారాయణ, బి నాగరాజు, బొమ్మల రాము, వాసు, అజయ్, నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఆశా వర్కర్లు

ఆశా వర్కర్స్ యూనియన్ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి- సబ్బవరం

ఆంధ్రప్రదేశ్ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర 4వ మహాసభకు సంబంధించి వాల్ పోస్టర్‌ను మండలంలోని గుల్లేపల్లి గ్రామంలో మంగళవారం సిఐటియు మండల కార్యదర్శి ఉప్పాడ సత్యవతి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 12, 13 తేదీల్లో విజయనగరంలో ఈ మహాసభ జరుగుతుందని చెప్పారు. పెద్ద ఎత్తున ఆశా కార్యకర్తలు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు డి.భవాని, శ్రీకాంతి, వరలక్ష్మి, దేముడమ్మ తదితరులు పాల్గొన్నారు.

వేచలం పిహెచ్‌సిలో 'ఆశా డే'

ప్రజాశక్తి- దేవరాపల్లి

మండలంలోని వేచలం పిహెచ్‌సిలో వైద్యాధికారి బి.హారిక ఆధ్వర్యంలో మంగళవారం ఆశా డే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నపిల్లలకు అదనపు పోషక ఆహారం ఇవ్వాలన్నారు. ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. లెప్రసీ సర్వే ఈనెల 30లోగా పూర్తి చేయాలన్నారు. యాప్‌లు ఎలా వాడాలి, యాప్‌లో అటెండెన్స్ ఎలా వేయాలో అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో వైద్యాధికారి డి.గోవిందరెడ్డి, ఎంపీహెచ్‌ఈఓ శంకర్రావు, వైద్య సిబ్బంది ముంతాజ్ బేగం, ఎంఎల్‌హెచ్ పీఎస్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

కళ్లద్దాలు పంపిణీ చేస్తున్న అప్పలరాజు తదితరులు

కళ్లద్దాల పంపిణీ

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలోని కాశీపురం గ్రామానికి చెందిన 21 మంది వృద్ధులకు సద్గురు చిన్మయి వెల్ఫేర్ ట్రస్ట్ ఫౌండర్ ప్రతినిధి ఎన్.అప్పలరాజు మంగళవారం కాశీపురం రామాలయంలో కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల 19న ఎల్వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి ద్వారా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించగా, ఈ 21 మంది శస్త్ర చికిత్సకు ఎంపికయ్యారని తెలిపారు. వీరికి ఆపరేషన్ అనంతరం ట్రస్ట్ తరపున ఉచితంగా కళ్లద్దాలు అందించినట్లు చెప్పారు. గ్రామానికి చెందిన ఆదిరెడ్డి మహాలక్ష్మి నాయుడు మనుమరాలు పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసి, భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆదిరెడ్డి చిన్న కన్నబాబు, ఆదిరెడ్డి చిన్నమనాయుడు, చామంతుల జగన్నాథం పాల్గొన్నారు.

సంపద తయారీ కేంద్రం పరిశీలన

ప్రజాశక్తి-కశింకోట : మండలంలోని సోమవారం గ్రామంలో చెత్త నుండి సంపద తయారు కేంద్రాన్ని జిల్లా పంచాయతీ అధికారి శిరిషరాణి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంపద కేంద్రాల ద్వారా చెత్త నుండి ఎరువును తయారు చేసి ఇవ్వాలన్నారు. తడి, పొడి చెత్తను సంపద కేంద్రాలకు తరలించి రైతులకు ఎరువు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. అందుకు ప్రతి సచివాలయంలో చెత్త సంపద సేకరణలో ప్రాధాన్యత ఉండేలే కార్యదర్శులు పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న డిపిఒ

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి

అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి-అనకాపల్లి

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగం, ఆయన ఆశయాలు దేశానికి దిక్సూచి వంటివని రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, ఎంపీ సత్యవతి పేర్కొన్నారు. అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా స్థానిక భీముని గుమ్మంలో అంబేద్కర్ విగ్రహానికి వారు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ పలక యశోద రవి, కార్పొరేటర్లు మందపాటి సునీత, జాజుల ప్రసన్న లక్ష్మి, వైసిపి నాయకులు పాల్గొన్నారు. స్థానిక కలెక్టరేట్‌లో కలెక్టర్ రవి పఠాన్ శెట్టి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డిఆర్ఓ వెంకటరమణ, సాంఘిక సంక్షేమ శాఖ డిడి టి.అజయ్ బాబు, ఎస్సీ హాస్టల్ వార్డెన్లు పాల్గొన్నారు. టిడిపి కార్యాలయంలో ఆ పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు బుద్ద నాగ జగదీశ్వరరావు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేశారు. భీముని గుమ్మం అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, కటారి అప్పారావు నివాళులర్పించారు. డివిఆర్ క్యాంపు కార్యాలయంలో వైసిపి పార్లమెంట్ పరిశీలకులు దాడి రత్నాకర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేశారు. గవరపాలెం అంబేద్కర్ నగర్ వద్ద రేపాక రామారావు వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఎఎంఎఎల్ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ జి జయ బాబు అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. తుమ్మపాల ఇందిరా కాలనీలో సబ్ రిజిస్ట్రార్ బంగారు వెంకటేశ్వరరావు అంబేద్కర్ విగ్రహం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. రామచంద్ర థియేటర్ జంక్షన్ వద్ద దళిత సంఘాల నాయకులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

సబ్బవరం : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంఇఒ ఎస్.అప్పలరాజు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. పాఠశాల ఇన్‌ఛార్జి హెచ్ఎం సిహెచ్.చిన్నమ్మాయి పిడి రెహమాన్, ఉపాధ్యాయులు పివి.భాస్కరరావు, పి.ప్రసాద్, కుమార్ ప్రకాష్, రాధాకుమారి, డేవిడ్ సురేష్, శ్రీనివాసరావు, గురునాథరావు, విద్యార్థులు పాల్గొన్నారు.


చీడికాడలో..

వర్ధంతి కార్యక్రమాల్లో వక్తలు

కె.కోటపాడు : స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి సబ్ రిజిస్ట్రార్ బంగారి వెంకటేశ్వరరావు పూలమాలను వేశారు. సీనియర్ అసిస్టెంట్ శంకర్రావు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

కశింకోట : స్థానిక బిసి బాలుర వసతి గృహం వద్ద అంబేద్కర్ విగ్రహానికి ఎస్ఐ ఆదినారాయణ రెడ్డి నివాళ లర్పించారు ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ నారాయణరావు, దళిత నాయకులు పావాడ సన్యాసిరావు, విద్యార్థులు పాల్గొన్నారు. జాతీయ రహదారిపై టిడిపి నాయకులు ఉగ్గిన రమణమూర్తి, మాజీ ఎంపిపి పెంటకోట సుబ్బలక్ష్మి, పెంపకోట రాము, సిదిరెడ్డి శ్రీనివాసరావు తదితరులు నివాళులర్పించారు.

దేవరాపల్లి : స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి ఎంపిపి కిలపర్తి రాజేశ్వరి పూలమాల వేసి నివాళులర్పించారు. మండలంలోని అలమండలో దళిత నాయకులు పల్లా సంతోష్ ఆధ్వర్యంలో సర్పంచ్ దాడి జగన్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎంపిపి కిలపర్తి భాస్కరరావు, జడ్పిటిసి కర్రి సత్యం, మాజీ జడ్పిటిసి పోతల పాత్రునాయుడు ఎంపిటిసి కృష్ణమూర్తి పాల్గొన్నారు

వడ్డాది : బుచ్చయ్యపేట మండలం బంగారుమెట్ట, వడ్డాది గ్రామాల్లో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్ కోరుకొండ కామలక్ష్మి సూరి అప్పారావు, ఎడ్ల రామ్మూర్తి, మీసాల మోహన్‌రావు, కోరుకొండ విజయ్, వంగల గోపి తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌టిపిసిలో అంబేద్కర్ వర్ధంతి

పరవాడ : అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఎన్టీపీసీ సింహాద్రి సర్వీస్ బిల్డింగ్ సమ్మంద్ హాల్‌లో అంబేద్కర్ చిత్రపటానికి ఎన్టిపిసి హెచ్ఓపి జీసి చౌక్, సిజిఎం బి.రామారావు, ఎస్.గోవిందరాజన్, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిఎమ్, హెచ్ఓడీలు, ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

చీడికాడ:భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ గొల్లవెల్లి రాజబాబు, జడ్పిటిసి లాలం శారద వరలక్ష్మి జానకిరామ్, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ ఎర్ర అప్పారావులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు పరవాడ మహేష్, పాల సంఘం డైరెక్టర్ పరవాడ రామారావు, కార్యకర్తలు పుట్టా రామ్ కుమార్, కరగాన శివ పాల్గొన్నారు.

నర్సీపట్నం రూరల్: అబీద్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, నాయకులు నమ్మి రమణరాజు, వేగి శెట్టి శ్రీను, మాకిరెడ్డి వెంకటరమణ, సప్పా నానాజీ పాల్గొన్నారు.

పాయకరావుపేట:పంచాయతీ కార్యాలయం వద్ద అంబేద్కర్ విగ్రహానికి దళిత బహుజన పార్టీ అధ్యక్షులు వడ్డమూరి కృష్ణ స్వరూప ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు దాసరి అన్నపూర్ణ, టౌన్ ప్రెసిడెంట్ జక్కల సూరిబాబు, పెదపాటి నూకరాజు పాల్గొన్నారు.

దుస్తులు పంపిణీ చేస్తున్న మంత్రి, ఎంపీ

గొలుగొండ: ఏఎల్‌పురంలో సర్పంచ్ లోచల సుజాత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు. జోగుంపేటలో సర్పంచ్ జువ్వల లక్ష్మి మండల మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జువ్వల దేముడు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. చిట్ల అప్పారావు మాస్టారు, బుంగ మాణిక్యం, చిగిలి అచ్చిరాజు, చేపల దేవుడు, జువ్వల నారాయణ పాల్గొన్నారు. గొలుగొండ గ్రామ పంచాయతీ శివారు పేట మాలపల్లి స్కూలు ఆవరణలో మాజీ జెడ్పీటీసీ చిట్ల చలపతిరావు. గొలుగొండ గ్రామ సర్పంచ్ కసిపెల్లి అప్పారావు(బుజ్జి), జక్కు అప్పలస్వామి నాయుడు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వార్డు మెంబర్ చిట్ల నూకరాజు అప్పారావు, చంటి, నిక్కల రాజబాబు, కొల్లా బత్తిన కళ్యాణ్ పాల్గొన్నారు.

మాడుగుల:వీరవల్లి అగ్రహారంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. మండల వైస్ ఎంపీపీ కొత్తపల్లి శ్రీనివాస్, ఎం.కోడూరు సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావు, వీరవల్లి సర్పంచ్ వెలగాడ కామ లక్ష్మి ఈశ్వరరావు, వైస్ సర్పంచ్ ధనమ్మ హరి, మాజీ వైస్ సర్పంచ్ దాడి రాజేశ్వరరావు, బొబ్బాది ఈశ్వరరావు, కామరాజు, డీజే చిన్న, అంబేద్కర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

మాకవరపాలెం:తామరం గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి గొంతిన హరిబాబు పూలమాల వేసి నివాళులు అర్పించారు. గిడుతూరు, మల్లవరం, బూరుగు పాలెం తదితర గ్రామాల్లో వర్ధంతి నిర్వహించారు.

కొత్తకోట: కొత్తకోట గ్రామ అంబేద్కర్ కాలనీ వన్ లో అంబేద్కర్ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ బాలయ్య, బి. బుల్లిబాబు, మల్లేటి రాజు, ఎంపిటిసి పూడి దేవ, పూడి అప్పారావు, నాగరాజు, టి.శేఖర్ పాల్గొన్నారు.

ఎస్.రాయవరం:గోకులపాడులో అంబేద్కర్ విగ్రహానికి పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబురావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నూకినాయుడు, లోవరాజు శ్రీను, ప్రసాద్, అంబేద్కర్ యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కొత్తకోటలో..

మాట్లాడుతున్న ఏపీవో ఈశ్వరరావు

ఉపాధి హామీ పనులు గుర్తించాలి

ప్రజాశక్తి-నక్కపల్లి:2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఉపాధి హామీ పనులు గుర్తించాలని ఎ పీఓ ఈశ్వరరావు సూచించారు. మండలంలోని రేబాక పంచాయతీలో సర్పంచ్ సాదిరెడ్డి శ్రీనివాసరావు అధ్యక్షతన మంగళవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆర్థిక సంవత్సరంకు సంబంధించిన పనులను గుర్తించి, వంద రోజుల పని దినాలు కల్పించాలన్నారు. ఉపాధి హామీ పథకంలో వచ్చిన మార్పులను క్షుణంగా తెలియజేశారు.కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకు వచ్చిన ఎన్ఎంఎంఎస్ అప్లికేషన్‌లో ప్రతిరోజు రెండు పర్యాయాలు హాజరు తప్పనిసరిగా నమోదు చేయాలని మేట్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు వెల్లంకి ధనలక్ష్మి, ఉపాధి హామీ సాంకేతిక సహాయకుడు రమేష్ పాల్గొన్నారు.

దుప్పట్లు, బియ్యం పంపిణీ

ప్రజాశక్తి-మాకవరపాలెం:క్రిస్మస్ వేడుకల్లో భాగంగా మండల కేంద్రంలోని కొత్త వీధిలో క్రీస్తు ప్రార్ధన సంఘం ఆధ్వర్యంలో పలువురు పాస్టర్లకు దుప్పట్లు, బియ్యం మంగళవారం పంపిణీ చేశారు. మండలంలో ఉన్న సుమారు 50 మందికి పాస్టర్ల కుటుంబాలకు సరుకులు పంపిణీ చేశారు. ఎంపీపీ సత్యనారాయణ మాట్లాడుతూ, పాస్టర్లను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందన్నారు. క్రీస్తు ప్రార్థన సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేయడం ఎంతో శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో క్రీస్తు ప్రార్ధన సంఘం అధ్యక్షులు పాస్టర్ కిరణ్ బాబు, భద్రాచలం తదితరులు పాడుతున్నారు.

బియ్యం బస్తా ఇస్తున్న ఎంపిపి

గుర్తు తెలియని మృతదేహం

ప్రజాశక్తి-యస్.రాయవరం:మండలంలోని నర్సీపట్నం రోడ్డు రైల్వే స్టేషన్‌లో గుర్తు తెలియని మృతదేహం ఉన్నట్లు మంగళవారం స్థానికులు తెలిపారు. నర్సీపట్నం రోడ్డు స్టేషన్‌లో ఒకటవ నెంబరు ప్లాట్ ఫారం బెంచ్ పై వ్యక్తి మృతదేహం గుర్తించిన స్థానికులు, ప్రయాణికులు స్టేషన్ మాస్టర్ కు సమాచారమందించారు. మృతుడి ఎడమ చేతిపై పండు అని తెలుగులో పచ్చబొట్టు ఉందని, ఎరుపు రంగు గడుల చొక్కా, సిమెంట్ కలర్ ప్యాంటు ధరించి ఉన్నాడని తెలిపారు.గడచిన నాలుగు రోజులుగా స్టేషన్ పరిసరాలలోనే మృతుడు సంచరించినట్లు స్థానికులు తెలిపారు. స్టేషన్ మాస్టర్ తుని రైల్వే పోలీసులకు సమాచారమందించారు.

కొనసాగిన మత్స్యకారుల ధర్నా

ప్రజాశక్తి-నక్కపల్లి: హెటిరో ఫైప్‌లైన్ ఏర్పాటుకు వ్యతిరేకంగా మత్స్యకార జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన శాంతియుత మహా ధర్నా మంగళవారం నాటికి 371 వ రోజుకు చేరింది. శిబిరం వద్ద మత్స్యకారులు ఫైప్‌లైన్‌కు వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. మత్స్యకారుల జీవన విధానానికి నష్టం కలిగించే ఫైప్ లైన్‌కు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతులు ఇవ్వకూడదని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మత్స్యకారులు చేపల సోమేష్, మైలపల్లి జాను, మైలపల్లి శివాజీ, మైలపల్లి బాపూజీ, చొక్క గోపి, పిక్కి తాతాజీ, పిక్కి దేవరాజ్ పాల్గొన్నారు.

వాతావరణ మార్పులతో

ఆందోళనలో రైతులు

ప్రజాశక్తి-రోలుగుంట:అల్ప పీడన ప్రభావంతో వాతావరణంలో మార్పులు చోటు చేసుకోవడంతో వరి రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరి పంట మండలంలోని అన్ని గ్రామాల్లో కోతకు సిద్ధంగా ఉంది. వాతావరణంలో మార్పులు రావడంతో వరి కోతలు నిలిపివేశారు. ఇటీవల కురిసిన వర్షానికి మండలంలో కొంత మంది ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సాంబ మసూరి, సోనామసూరి రకాలు మందుగా పండటంతో గత వారం రోజుల క్రితం కురిసిన వర్షానికి తడిసి పోవడంతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రస్తుతం ఆర్‌జిఎల్ తదితర రకాల పంటలు పండి కోతకు సిద్ధంగా ఉంది.మండలంలోని అన్ని గ్రామాల్లో సుమారు 1000 హెక్టార్లలో పంట కోతకు వచ్చింది. దీంతో రైతన్నల్లో ఆందోళన నెలకొంది.

కోతకు సిద్ధంగా ఉన్న వరి పంట

విజయవాడకు వెళ్లిన వైసిపి నేతలు

ప్రజాశక్తి-గొలుగొండ:విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఈనెల 7న బుధవారం ముఖ్యమంత్రి వైయస్. జగన్ మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగే జయహో బీసీ మహా సభకు ఎంపిపి గజ్జలపు మణికుమారి, మండల పార్టీ అధ్యక్షులు లెక్కల సత్యనారాయణ ఆధ్వర్యంలో మండలం నుంచి బస్సుల్లో వైసిపి నేతలు, కార్యకర్తలు బయలు దేరిన వెళ్లారు.

వెళుతున్న నాయకులు

జగనన్న గృహాల బిల్లులు చెల్లించాలి

సమీక్షా సమావేశంలో సర్పంచ్, ఎంపిటిసి సభ్యుల వినతి

ప్రజాశక్తి-కోటవురట్ల: జగనన్న కాలనీల్లో కనీస సౌకర్యాలు కల్పించడంతో పాటు బిల్లులు సకాలంలో చెల్లించాలని పలువురు సర్పంచ్, ఎంపిటీసీ సభ్యులు కోరారు. మండల ప్రత్యేక అధికారి ఉదయశ్రీ మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ మేరకు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్య అతిథిగా హాజరైన జడ్పిటిసి సభ్యురాలు ఉమాదేవి మాట్లాడుతూ, పాఠశాలల్లో పూర్తిస్థాయి ఉపాధ్యాయ, సిబ్బందిని నియమించాలని, జగనన్న కాలనీ లబ్ధిదారులకు బిల్లులు చెల్లించడంలో నిర్లక్ష్యం చేయరాదన్నారు. కొడవటిపూడి గ్రామ సర్పంచ్ అప్పారావు మాట్లాడుతూ, గ్రామంలో నిర్మిస్తున్న కాలనీ ఇళ్ల వద్ద నీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అదేవిధంగా పలువురు గ్రామ సర్పంచులు కాలనీ ఇళ్ల స్థలాలు ఊరికి దూరంగా ఏర్పాటు చేయడంతో ఎవరికీ నిర్మాణం చేపట్టే ఉద్దేశం లేదని, వేరేచోట కొనుగోలు చేసి లబ్ధిదారులకు పట్టాలు అందజేయాలని కోరారు. దీనిపై స్పందించిన గృహ నిర్మాణ శాఖ అధికారులు ప్రస్తుతం స్థలాలు కొనుగోలు చేసే ఉద్దేశం, అవకాశం లేదన్నారు. నిర్మించుకునే వాళ్ళ సొంత స్థలాలు ఉంటే మంజూరు చేస్తామని ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.. అనంతరం గ్రామీణ నీటి సరఫరా ఇంజనీర్ కరుణ, పంచాయతీరాజ్ ఇంజనీర్ వర్మ మండలంలో చేపడుతున్న పనుల వివరాలు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, బికెపల్లి ఎంపీటీసీ సభ్యులు రాంబాబు, సర్పంచులు బివి రమణ, వరహాల బాబు, శివ, అనిల్ కుమార్, ఎరుకునాయుడు, పలు శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి ఉదయశ్రీ

బైకు ర్యాలీని ప్రారంభిస్తున్న సిపి శ్రీకాంత్

సకాలంలో స్పందిస్తే ప్రాణాలు పదిలం

- నగర పోలీస్ కమిషనర్ శ్రీకాంత్

ప్రజాశక్తి - ఆరిలోవ : రహదారి ప్రమాదాలు, గుండె సమస్యలు సంభవించినప్పుడు సకాలంలో స్పందించి స్వల్ప వ్యవధిలో ఆసుపత్రికి తరలిస్తే విలువైన ప్రాణాలు కాపాడే అవకాశం ఎక్కువ ఉంటుందని నగర పోలీసు కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ అన్నారు. ఆరిలోవ హెల్త్‌సిటీలోని అపోలో ఆసుపత్రిలో మంగళవారం రహదారి భద్రత అవగాహన కార్యక్రమానికి శ్రీకాంత్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు తక్షణమే 1066 నెంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు. ఈ విషయంలో ఎటువంటి అపోహలకు లోను కాకుండా అంబులెన్స్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇస్తే పోలీసులు, కోర్టులు చుట్టూ తిరగాలనే అపోహలు పెట్టుకోవద్దన్నారు. అపోలో సీనియర్ కార్డియాలజిస్ట్ దివ్య కుమార్ బారువా మాట్లాడుతూ, గుండె పోటుకు గురైన వ్యక్తికి ఎటువంటి ప్రాథమిక చికిత్స చేయాలి, తక్కువ సమయంలో అందుబాటులో అన్ని సౌకర్యాలు ఉన్న ఆసుపత్రికి చేర్చే విషయంపై అవగాహన కల్పించారు. సీనియర్ కార్డియాలజిస్ట్ నందకుమార్ పాణిగ్రహి మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, గోల్డెన్ అవర్‌ను ఎలా ఉపయోగించుకోవాలో అవగాహన కల్పించారు. డాక్టర్ మధుసూధనరావు, డాక్టర్ రవిరాజ్ మాట్లాడుతూ, రహదారి ప్రమాదాలు, గుండె వ్యాధులపై ఎలా స్పందించాలో వివరించారు. అనంతరం ఆరిలోవ అపోలో సిబ్బంది, యువకులు అపోలో ఆసుపత్రి నుంచి చినగదిలి మీదుగా స్కిల్‌డెవలప్‌మెంట్ సెంటర్ వరకు రహదారి భద్రతపై అవగాహన కల్పిస్తూ బైకు ర్యాలీ నిర్వహించారు.

గ్యాట్ -2023కు దరఖాస్తులు

ప్రజాశక్తి-మధురవాడ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ (బిటెక్, ఎమ్.టెక్), ఫార్మసీ (బి.ఫార్మసీ, ఎమ్.ఫార్మసీ), ఎమ్.ఆర్క్, మేనేజ్‌మెంట్, లా, సైన్స్, హ్యూమనిటీస్, నర్సింగ్, పారామెడికల్ కోర్సులలో 2023 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకుగాను జాతీయ స్థాయిలో ప్రవేశ పరీక్షలను నిర్వహించనున్నట్లు వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్ధవటం వెల్లడించారు. గీతం అడ్మిషన్ టెస్ట్ (గ్యాట్)- 2023 పేరిట జరిగే ప్రవేశ పరీక్షల ద్వారా గీతం విశాఖపట్నం, హైదరాబాద్, బెంగళూరు ప్రాంగణాలలో అర్హులైన వారికి ప్రవేశాలు కల్పిస్తామన్నారు. మంగళవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో దీనికి సంబంధించిన పోస్టర్‌ను అకడమిక్ ప్రొవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జయశంకర్ వారియర్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్‌తో కలిసి ఆవిష్కరించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విశాఖపట్నం, హైదరాబాద్, బెంగళూరు ప్రాంగణాలలో నిర్వహిస్తున్న అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులకు గ్యాట్-2023 ప్రవేశ పరీక్షను దేశ వ్యాప్తంగా 134 కేంద్రాలలో ఆన్‌లైన్‌లో నిర్వహిస్తున్నామని తెలిపారు. మొత్తం 2 గంటల కాలవ్యవధితో 200 మార్కులకు జరిగే ప్రవేశ పరీక్షలో 100 మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు ఉంటాయని, ప్రతి ప్రశ్నకూ రెండు మార్కులు ఉంటాయని తెలిపారు.

ప్రతిభ గల విద్యార్థులకు స్కాలర్ షిప్

ప్రతిభగల విద్యార్థులను ప్రోత్సహించడానికి ప్రతిభ స్కాలర్‌షిప్‌ను అందిస్తున్నట్లు వీసీ ప్రకటించారు. గీతం ప్రవేశ పరీక్ష, జెఇఇ మెయిన్ జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షల్లో, ఎపి ఇఎపి సెట్, తెలంగాణ ఎంసెట్ ప్రవేశ పరీక్షలతో పాటు జాతీయ స్థాయి పోటీ పరీక్షలలో ర్యాంకులు సాధించిన వారికి ఫీజులో రాయితీ అందిస్తామన్నారు. క్రీడలలో ప్రతిభ కనబరిచిన వారికి కొత్తగా గీతం ప్రవేశాల్లో ప్రాధాన్యతతో పాటు స్కాలర్‌షిప్ అందజేస్తున్నామని తెలిపారు. గీతం ప్రవేశ పరీక్షల పూర్తి వివరాలు, దరఖాస్తు చేసుకునేందుకు www.gitam.edu వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

వేతన బకాయిలపై పారిశుధ్య కార్మికుల ధర్నా

ప్రజాశక్తి -మాడుగుల గ్రామపంచాయతీలలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్న కార్మికులకు వేతనాలు తక్షణం చెల్లించాలని గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి నరసింహమూర్తి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకురాలు భవాని డిమాండ్ చేశారు. కొద్దికాలంగా సిబ్బందికి వేతనాలు ప్రభుత్వం చెల్లించక పోవడంపై మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు.

వేతనాలు చెల్లించకపోవడంతో పారిశుద్ధ కార్మికులు ఆకలితో జీవితాలు వెళ్లదీస్తున్నారని అన్నారు. ప్రతినెల 10వ తేదీ లోపు వేతనాలు చెల్లించాలని, 21 శాతం జీతాలు పెంచి, అవసరమైన పనిముట్లు అందజేయాలని తెలిపారు. ఎంపీడీవో మీనా కుమారికి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికుల సంఘం అధ్యక్షులు అచ్చిబాబు, కార్యదర్శి ఈశ్వరరావు, అప్పారావు కామరాజు, నరసింగరావు పాల్గొన్నారు.

వినతి పత్రం అందిస్తున్న సిపిఎం నేతలు

అఘాయిత్యాలను ధైర్యంగా ఎదుర్కోవాలి

ప్రజాశక్తి-నక్కపల్లి: మహిళలపై జరిగే అఘాయిత్యాలను ధైర్యంగా ఎదుర్కోవాలని పోలీసులు తెలిపారు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను ఎదుర్కోవడంపై స్థానిక కళాశాలలో మంగళవారం విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. మహిళలపై లైంగిక, వరకట్న వేధింపులు, దాడులు జరుగుతున్న నేపథ్యంలో వాటిని ఏ విధంగా ఎదుర్కోవాలి అనే అంశంపై మొబైల్ టెలివిజన్ ద్వారా అవగాహన కల్పించారు. మహిళా చట్టాలపై అవగాహన వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శైలజ, ఎన్ఎస్ఎస్ పిఒ అప్పారావు, అధ్యాపకులు దివ్య, ఇందిరా రాణి భీమసేన, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న పోలీసులు

క్రీడాకారులకు అభినందన

ప్రజాశక్తి-నక్కపల్లి:మండలంలోని చినదొడ్డిగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు క్రీడల్లో రాణించడంపై హెచ్ఎం వై అప్పారావు, పిడి దేముళ్ళు కొనియాడారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఉమ్మడి జిల్లా ఆధ్వర్యంలో వేమర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో జరిగిన అండర్ -17 విభాగంలో 10వ తరగతి విద్యార్థి తోట బాలగోవింద్ త్రోబాల్ క్రీడలో ద్వితీయ స్థానం సాధించగా, అండర్ -17 బాలికల విభాగంలో నాయుడు శరణ్య బాల్ బ్యాడ్మింటన్ క్రీడల్లో ద్వితీయ స్థానంలో నిలిచారు. ఈ మేరకు హెచ్ఎం అప్పారావు, పిడి దేముళ్ళు, తోటి ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న హెచ్ఎం, పిడి

కంటి వైద్య పరీక్షలు

కంటి వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

ప్రజాశక్తి-చీడికాడ:మండల కేంద్రంలో పంచాయతీ కార్యాలయం వద్ద వైఎస్ఆర్ కంటి వైద్య సేవల్లో భాగంగా స్క్రీనింగ్ పరీక్షలు చేశామని ఆప్తమాలజిస్ట్ కె.శ్రీనివాస్ తెలిపారు. కంటిలో శుక్లాలతో బాధపడుతున్న వారిని గుర్తించి శస్త్ర చికిత్సకు సుమారు 30 మందిని ఎంపిక చేశామన్నారు. వీరిని కంటి శస్త్ర చికిత్సకు తరలిస్తామని, ఆధార్, ఆరోగ్యశ్రీ, బ్యాంకు పాసుబుక్ జిరాక్స్ తీసుకుని బయలు దేరాలని ఆయన కోరారు. 60 సంవత్సరాలు దాటిన వృద్ధులకు ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేస్తామన్నారు. ఇటువంటి వైద్య శిబిరాలను ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం ఎఎన్ఎమ్, పంచాయతీ కార్యదర్శి సన్యాసిరావు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైద్యాధికారి శ్యామ్‌కుమార్

ప్రజారోగ్యంపై శ్రద్ధ చూపాలి

ప్రజాశక్తి-గొలుగొండ:ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని గొలుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శ్యామ్‌కుమార్ సూచించారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశ వర్కర్లకు, హెల్త్ సిబ్బంది, వివిధ గ్రామాలకు చెందిన ప్రాథమిక ఆరోగ్య కార్యకర్తలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

రోలుగుంట:ప్రజల ఆరోగ్య వివరాలను ఆశ కార్యకర్తలు ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని బుచ్చెంపేట పిహెచ్‌సి వైద్యాధికారి సునీత పేర్కొన్నారు. బుధవారం పిహెచ్‌సిలో ఆశాడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశా కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పలు అంశాలను వివరించారు. ఎల్‌సిడి, సిడి కోసం ఎన్ఎల్ఇపి యాప్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం పొంది తిరిగి వచ్చిన రోగుల వివరాలను అప్‌లోడ్ చేయాలన్నారు. ఆశలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

ఆశా డేలో పాల్గొన్న వైద్యాధికారి సునీత

అభివృద్ధిపై దృష్టి

ప్రజాశక్తి-యస్.రాయవరం:గ్రామాల్లో అభివృద్ధిపై దృష్టి సారించేందుకే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు అన్నారు. మంగళవారం వమ్మవరం గ్రామంలో 3వ రోజు చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ, గ్రామస్తుల నుండి వస్తున్న వినతులను పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పథకాల బుక్‌లెట్ ఇస్తున్న ఎమ్మెల్యే బాబూరావు